



● గుంటూరు : ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు



భక్తి శ్రద్ధలతో.. రంజాన్

- ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు
- వేలాదిగా తరలి వచ్చిన ముస్లింలు

నరసరావుపేట, ఏప్రిల్ 11: పవిత్ర రంజాన్ పండుగను గురువారం జిల్లా అంతటా ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. బుధవారం రాత్రి నెలవంక దర్శనంతో గురువారం ఈద్ ఉల్ ఫితర్ పర్వ దినాన్ని అట్టహాసంగా చేసుకున్నారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేసిన వారు దీక్ష లు విరమించి రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి ఈద్గాల వద్ద జరిగే ప్రార్థనలకు చిన్నా పెద్ద తారత మ్యం లేకుండా భారీగా హాజరయ్యారు. ఒకరినొకరు పలక రించుకుంటూ, ఆలింగనాలు చేసుకుంటూ సందడి చేశారు. ఈద్గా మైదానాల వద్దకు పెద్దసంఖ్యలో చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈద్గాల వద్ద ప్రార్థనల అనంతరం రంజాన్ విశిష్టతను చాటిచె బుతూ మతపెద్దలు ప్రత్యేక సందేశాలు ఇచ్చారు. పోలీసులు ఈద్గాల వద్ద బందోబస్తు నిర్వహించారు. పేదలకు అన్నదానం, వ స్త్రదానం, ఫిత్రా అందజేశారు.

● నరసరావుపేటలోని ప్రకాష్‌నగర్ ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణ నలుమూలల నుంచి ముస్లింలు ప్రార్థనలకు వేలాదిగా తరలి వచ్చారు. ప్రకాష్‌నగర్ వీధులు ముస్లింలతో కిటకిట లాడాయి. సాహి ఇమామ్ రజా ప్రత్యేక ప్రార్థనలను చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రార్థనలకు హాజరై ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండలంలోని పెదతు రకపాలెం, చినతురకపాలెం, ములకలూరు తదితర గ్రామాల్లో రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు.

● బాపట్లలోని పలు ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణంలోని ఇస్లాంపేట, జమేదారుపేట ఈద్గాలు ముస్లింలతో కిటకిటలాడాయి. కలెక్టర్ పి.రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్ జిందాల్, వివిధశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ముస్లింలకు రంజాన్ శుభా కాంక్షలు తెలిపారు.



నరసరావుపేటలోని ఈద్గాలో జరిగిన రంజాన్ ప్రార్థనలకు హాజరైన ముస్లింలు



మంగళగిరిలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న నారా లోకేశ్

నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి

- అలసత్వం వహిస్తే కఠిన చర్యలు
- ఎన్నికల ప్రత్యేక పరిశీలకుడు, విశ్రాంత ఐపీఎస్ దీపక్ మిశ్రా

నరసరావుపేట, ఏప్రిల్ 11: పోలీస్ సిబ్బంది నిష్పక్ష పాతంగా, పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వహిం చాలని పోలీస్ ప్రత్యేక పరిశీ లకుడు, విశ్రాంత ఐపీఎస్ దీపక్‌మిశ్రా తెలిపారు. ఎన్నికల నిర్వహణపై నరసరావుపేట కలెక్టరేట్‌లో గురువారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఒక వర్గానికి, ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరించరాదన్నారు. ఎన్నికల విధుల్లో అలసత్వం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నిర్వహణపై తీసు కుంటున్న చర్యలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివశంకర్ వివరించారు. పోలింగ్ స్టేషన్లలో కనీస వసతులు, సీ విజిల్ యాప్, ఎన్నికల నియమావళి తదితర అంశాలను తెలి పారు. ఎస్పీ బిందుమాధవ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా రూ.139.51 లక్షలు సీజ్ చేసినట్లు తెలిపారు. ఇంటిగ్రేటెడ్, ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్‌పోస్టుల వద్ద తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీపీ శంఖబ్రతబాగ్చీ, రేంజి ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి, జేసీ శ్యాంప్రసాద్, డీఆర్వో వినాయకం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రత్యేక పరిశీలకుడు దీపక్‌మిశ్రా, అడిషనల్ డీజీపీ శంఖబ్రతబాగ్చీ, ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి, కలెక్టర్ శివశంకర్, ఎస్పీ బిందుమాధవ్

ఎన్నికల ఫిర్యాదుల కోసం.. 9440796184

నరసరావుపేట లీగల్: ఎన్నికల ఫిర్యాదు ల కొరకు 9440796184 అనే నెంబరును కేటాయిం చామని దానిని ఉపయోగించు కోవాలని ఎస్పీ బిం దుమాధవ్ తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించునేలా చేయడమే ధ్యేయమన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా ఎన్నికల ప్రవర్తనా నియ మావళిని ఉల్లంఘించినా, శాంతి భద్రతలకు విఘా తం కలిగించేలా ప్రవర్తించినా వెంటనే పోలీసుల దృష్టికి తేవాలన్నారు. స్థానిక మార్కెట్ యార్డులోని ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతా ఏర్పాట్ల ను ఎస్పీ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ప్రజాగళం నేడే

- కొల్లూరు, రేపల్లెలో బహిరంగ సభలు
- చంద్రబాబు పర్యటనకు ఏర్పాట్లు పూర్తి
- పెద్దసంఖ్యలో హాజరు కానున్న టీడీపీ శ్రేణులు
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే అనగాని, ఆనందబాబు



బాబు పర్యటన ఇలా..

శుక్రవారం మధ్యాహ్నం హెలి కాప్టర్‌లో చంద్రబాబు కొల్లూరులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద దిగతారు. అక్కడి నుంచి రోడ్డు మా ర్గంలో కొల్లూరుకు చేరుకుని ప్రజా గళం సభలో ప్రసంగిస్తారు. అనంత రం రోడ్డు మార్గంలో రేపల్లె ఎన్టీఆర్ సర్కి ల్‌కు చేరుకుని అక్కడ జరిగే సభ లో ప్రసంగిస్తారు. రాత్రికి రేపల్లెలోని టీడీపీ కార్యాలయంలో బస చేస్తారు. శనివారం ఉదయం పార్టీ నేతలతో సమీక్ష అనంతరం మధ్యాహ్నం తాడేపల్లికి రేపల్లెలోని హెలి ప్యాడ్ నుంచి వెళ్తారు.

వేమూరు, రేపల్లె, ఏప్రి ల్ 11: ఎన్నికల ప్రచా రంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు శుక్రవారం వే మూ రు, రేపల్లె నియోజకవర్గాల్లో పర్యటించ నున్నారు. ఈ సందర్భంగా ఆయా కొల్లూరు, రేపల్లెలో జరిగే ప్రజాగళం బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను టీడీపీ నేతలు ఇప్పటికే పూర్తి చేశారు. మధ్యాహ్నం వేమూరు నియోజకవర్గ పరిధిలోని కొల్లూరులో బహిరంగ సభ జరగనుండగా, సాయంత్రం రేపల్లెలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో ప్రజాగళం సభ జరగనుంది. ఒకే రోజు రెండు నియోజకవర్గాల పరిధిలో చంద్రబాబు పర్యటన నేపథ్యంలో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. వేమూరు లోని బాపట్ల లోక్‌సభ టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు ఇంటి సమీపంలో హెలిప్యాడ్ వద్ద ఏర్పాట్లను గురువారం మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు పరిశీలించారు. హెలిప్యాడ్ వద్ద 500 మంది మహిళలతో చంద్రబాబుకు స్వాగతం ప లుకుతామని విజయ్‌బాబు తెలిపారు. వేమూరు నుంచి రోడ్డు మార్గంలో చంద్రబాబు కొల్లూరుకు వచ్చి అక్కడ శివాలయ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రజాగళం సభలో ప్రసంగించనున్నారు. ఆయా ఏర్పాట్లను గురువారం ఆనందబాబుతో కలిసి రేపల్లె మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య పరి శీలించారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలతో పాటు తెనాలి పరిసర ప్రాం తాల నుంచి భారీగా జనసమీకరణ చేయాలని నాయకులకు ఆనంద బాబు సూచించారు. పెద్ద సంఖ్యలో ప్రజాగళం సభకు తరలి వచ్చే కూటమి శ్రేణులు, టీడీపీ అభిమానులకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆనందబాబు తెలిపారు. చంద్రబాబు అనుమతిస్తే వేమూరులో హెలికాప్టర్ దిగిన వెంటనే మహి ళలతో ఇష్టాగోష్ఠిని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజాగళం సభ విజయవంతంపై ఆనందబాబు భట్టిప్రోలు, చుండూరు, అమృతలూరు, వేమూరు తదితర ప్రాంతాల్లో ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేశారు.



ఉప్పూడి రోడ్డులోని హెలిప్యాడ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనగాని, చంద్రబాబు భద్రతా సిబ్బంది

రేపల్లెలోనే రాత్రి బస

ఎన్నికల ప్రచారంలో భాగంగా రేపల్లెలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ప్రజాగళం సభ అనంతరం చంద్రబాబు రాత్రి బస రేపల్లె లోనే ఉంటుందని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఉప్పూడి రోడ్డులోని హెలిప్యాడ్, ఎన్టీఆర్ సర్కిల్ సభా ప్రాం గణాన్ని గురువారం ఆయన పరిశీలించి ఏర్పాట్లపై నాయకు లకు, కార్యకర్తలకు సూచనలు చేశారు. నాయకులు, కార్యకర్త లు, అభిమానులు భారీగా పాల్గొని చంద్రబాబు పర్యటనను వి జయవంతం చెయ్యాలని కోరారు. సభ అనంతరం టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు రాత్రికి బస చేస్తారని తెలిపారు.

వేమూరులో హెలీప్యాడ్ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ మంత్రి ఆనందబాబు, మాజీ ఎమ్మెల్యే వెంకటసుబ్బయ్య, అధికార పార్టీ ప్రతినిధి విజయబాబు



పోలీసుల పేరుతో.. సైబర్ క్రైమ్

- టెలికమ్యూనికేషన్స్ నుంచి అంటూ ఓ మహిళ ఫోన్
- సెక్స్ స్కాండల్, మనీ లాండరింగ్ చేసినట్లు అభియోగాలు
- మహారాష్ట్ర పోలీస్ ఐడీ స్కైప్ ద్వారా లైన్‌లోకి తీసుకుని బేరాలు
- చివరి క్షణంలో అప్రమత్తమై ఫేక్ కాల్‌గా గుర్తించిన బాధితుడు





గుంటూరు, ఏప్రిల్ 11: సైబర్ నేరగాళ్లు సరికొత్త మో సాలకు తెర తీశారు. ఓటీపీలు, టాస్కులు వంటి నేరాలపై ప్రజల్లో అవగాహన కలగడంతో రూటు మార్చి పోలీసుల పేరుతో భయభ్రాం తులకు గురి చేసి వీడియో కాల్ చేసి నగదు బదిలీ చేయాలని మోసాలకు పాల్పడు తున్న ఘటన గుంటూరులో తాజాగా వెలుగు చూసింది. లోక్‌సత్తా సంస్థ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న గుంటూరుకు చెందిన కొత్తా సూర్య చివరి క్షణంలో అప్రమత్తమై ఫేక్‌కాల్‌గా గుర్తించి సైబర్ క్రైమ్ నుంచి తప్పించుకున్నారు. ఇందుకు సంబం ధించిన వివరాలు.. ఓ అపరిచిత మహిళ ఫోన్ చేసి తాను డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికమ్యూని కేషన్స్ (డీవోటీ) నుంచి మాట్లాడుతున్నట్లు సూర్య కు చెప్పింది. ఆధార్ కార్డుతో లింకైన మరో ఫోన్ నెం బరుపై కేసు నమోదైందని చెప్పి కాల్‌ను ముంబై పోర్ట్ పోలీసులకు బదిలీ చేసింది. నగ్న వీడియోల లింకులు పంపారని, మహిళలతో అసభ్యంగా ప్రవర్తించారని, మీ పేరు మీద 24 కేసులున్నాయి తాను మీపై నమోదైన కేసులకు ఇన్‌చార్జినని ఓ వ్యక్తి సూర్యకు చెప్పాడు. అయితే ఆ నెంబర్ తనది కాదని, తానెప్పుడూ ముంబైలో సిమ్ తీసు కోలేదని చెప్పగా మీ పేరుతో ఈ నెంబర్ ఉందని దీని ద్వారానే అనేక నేరాలు జరిగాయని అందు వల్ల మీరు ఒకసారి ముంబై పోర్ట్ పోలీస్‌స్టేషన్‌కు రావాలని చెప్పాడు. అయితే ప్రస్తుతం తాను వేరే పెళ్లి హడావుడి లో ఉన్నందున తర్వాత వస్తానని సూర్య బదులి చ్చారు. స్కైప్ ద్వారా స్టేట్మెంట్ ఇవ్వాలని, మహా రాష్ట్ర పోలీస్ 236 అనే స్కైప్ ఐడీ ద్వారా లైన్‌లోకి రావాలని చెప్పాడు. దీంతో సూర్య ఆ ఐడీ ద్వారా స్కైప్‌లో వారితో వీడియో కాల్‌లోకి వారు చెప్పినట్లు కనెక్ట్ అయ్యాడు. ఈ క్రమంలో వ్యక్తిగత వివరాలు అడుగుతూనే.. నెంబరు మీది కాదంటున్నారు, ఏ నేరం చేయలేదంటున్నారు కాబట్టి ఒకసారి సైబర్ క్రైమ్ వారిని సంప్రదించి కేసు క్లోజ్ చేస్తానని చెప్పి వైర్లెస్ సెట్ ద్వారా పోలీసు అధికారుల తరహాలో మాట్లాడుతున్నట్లు అతడు మాట్లాడాడు.

సూర్య ఆధార్ కార్డు నెం బర్ తీసుకుని మనీ లాండరింగ్ వంటి మరో రెండు కేసులు నమోదయ్యాయని అతడు చెప్పాడు. గతంలో జెట్ ఎయిర్ వేస్ ఎండీ నరేష్ గోయల్ ఆస్తులపై దాడి చేసిన సమయంలో అక్కడ లభించిన వాటిలో మీ ఏటీఎం కార్డు కూడా లభించిందని, మీ పేరుతో ముంబై కెనరా బ్యాంకులో అకౌంట్ ఉందని దాని ద్వారా రెండు కోట్ల లావాదేవీలు జరిగాయని బెదిరించాడు. ఆ కేసుకు తానే ఇన్‌చార్జినంటూ పోలీస్‌స్టేషన్ వివరాలు తీసుకుని నల్లపాడు పోలీసులు వచ్చి అరెస్టు చేస్తారని బెదిరించాడు. తాను పెళ్లి హడావుడిలో ఉన్నానని సూర్య చెప్పగా.. లైన్లో ఉండండని చెప్పిన అతడు పక్కకు వెళ్లి ఓ అధికారితో మాట్లాడినట్లు మాట్లాడి మళ్లీ లైన్‌లోకి వచ్చి సరే మూడు రోజుల వరకు మీకు వెసులుబాటు ఇవ్వాలంటే వెంటనే తాము పంపే అకౌంట్‌కు రూ.50 వేలు సెక్యూరిటీ డిపాజిట్ పంపాలని ఇండస్‌ఇండ్ బ్యాంకు ఖాతా నెంబరు పంపాడు. అయితే తన ఫోన్లో చార్జింగ్ అయిపోతుందని ఇంటికి వెళ్లిన తర్వాత డబ్బు పంపిస్తానని సూర్య చెప్పగా ఫోన్‌లైన్లో ఉన్న వ్యక్తి సరేనన్నాడు. ఆ తర్వాత అనుమానం వచ్చిన సూర్య వెంటనే ముంబైలో ఉన్న తన స్నేహితుడికి ఫోన్ చేసి అడగ్గా ఇదే తరహాలో ఇటీవల అనేక మోసాలు జరిగాయని తనకు కూడా ఇలాంటి ఫేక్ కాల్ వచ్చినట్లు అతను చెప్పారు. దీంతో సూర్య ఇండస్ ఇండ్ బ్యాంకు వారిని సంప్రదించగా ఆ బ్యాంకు ఖాతా ముంబైదే గాని అయితే ఇప్పటికే పలువురు మోసపోయినట్లు చెప్పారు. ఆ మూఠా కేసుల పేరుతో సీబీఐ, ఈడీ అధికారులమని సినిమా సెట్టింగ్‌లు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుంచి ఫోన్లు చేసి డబ్బు దోచుకుంటున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఈ తరహా కాల్స్‌కు ఎవరూ స్పందించవద్దని, అప్రమత్తంగా ఉండాల ని పోలీసులు కోరుతున్నారు.



కొలకలూరులో శివరామయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న భువనేశ్వరి

రాక్షస పాలకులను గద్దె దించాలి

- నిజం గెలవాలి యాత్రలో నారా భువనేశ్వరి
- వేల్పూరు, కొలకలూరులో బాధిత కుటుంబాలకు పరామర్శ

వేల్పూరు(శావల్యాపురం), ఏప్రిల్ 11: రాష్ట్రంలో రాక్షస పాలన ఉంది. రాక్షస ప్రభుత్వం రాజ్యమేలుతుంది. ప్రజలను నరకడం, హింసించడం తప్ప వైసీపీ గూండాలకు మరేదీ తెలియదు. అలాంటి పాలకులను గద్దె దించాలి. బావితరాలు, రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రతిఒక్కరూ ఓటును ఆయుధంగా మలుచుకుని వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలి.. అని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనే శ్వరి పిలుపునిచ్చారు. నిజం గెలివాలి కార్యక్రమంలో భాగంగా గురువా రం ఆమె శావల్యాపురం మండలం వేల్పూరు, తెనాలి మండలం కొలక లూరులో పర్యటించారు. చంద్రబాబు అరెస్టు సమయంలో గుండెపోటుతో మృతిచెందిన వేల్పూరు గ్రామానికి చెందిన తెలుగుయువత సభ్యుడు బోయపాటి మణకంఠ, కొలకలూరులో దాచేపల్లి శివరామయ్య కుటుంబస భ్యులను భువనేశ్వరి పరామర్శించారు. ఈ సందర్భంగా వేల్పూరు కళా మందిర్ సెంటర్‌లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలను ఉద్దే శించి ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ పులిబిడ్డలే పచ్చసైనికులని, వారంతా సైకిల్‌ను తొక్కుకుంటూ ముందుకెళ్లి టీడీపీ జండాను రెపరెపలాడించా ల్సిన సమయం ఆసన్నమైందన్నారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి 53 రోజులు నిర్బంధించారని, అందుకే ఎప్పుడూ బయటకు రాని తాను మహిళా శక్తిని చాటేందుకు నిజాన్ని గెలిపించేందుకు కార్యకర్తల మధ్యకు వచ్చానన్నారు. ఇసుక మాఫియాను అడ్డుకున్న టీడీపీ నేత మన్యం సుబ్బయ్యను కిరాతంగా పొట్టనబెట్టుకున్నారన్నారు. జై జగన్ అనమంటే జై చంద్రబాబు అన్నందుకు మాచర్లలో చంద్రయ్యను దారుణంగా చంపా రన్నారు. తాగునీరు అడిగినందుకు హంసవేణి అనే మహిళకు రెండు కళ్ళు పీకేశారని, నందికొట్కూరులో ముస్లిం మహిళను వైసీపీ నాయకులు అవహేళన చేశారన్నారు. వైసీపీ రాక్షస పాలనలో 30,196 మంది మహి ళలు కనిపించకుండా పోయారని తెలిపారు. చంద్రబాబు కోసమో, లోకేశ్ కోసమో తాను కార్యకర్తల మధ్యకు రాలేదని, ప్రజాస్వామ్యం నిలబడాలని, రాష్ట్రాన్ని అరాచకాలకు, అక్రమాలకు అడ్డాగా మార్చిన వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకే కార్యకర్తల మధ్యకు వచ్చానన్నారు. సూపర్‌సిక్స్ పథకా లతో మహిళలకు, రైతులకు, యువతకు మేలు జరగనుందన్నారు. పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు, ఆయన సతీమణి శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జడ్పీటీసీ పారా హైమావతి, టీడీపీ మండల అధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



వేల్పూరులో మణికంఠ కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న భువనేశ్వరి

యూపీఎస్సీ ఐఈఎస్/ఐఎస్ఎస్ఈ 2024

దిక్సూచి DIKSUCHI

ఎకనామిక్స్/స్టాటిస్టికల్ సర్వీసుల్లో జూనియర్ టైం స్కేల్ పోస్టుల భర్తీకి ఉద్దేశించిన ఇండియన్ ఎకనామిక్ సర్వీస్/ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్ ఎగ్జామినేషన్-2024 నోటిఫికేషన్ వెలువడింది. ఈ పరీక్షను యూపీఎస్సీ నిర్వహిస్తోంది. ఇండియన్ ఎకనామిక్ సర్వీస్‌లో 18 పోస్టులు, ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్‌లో 30 పోస్టులు చొప్పున మొత్తం 48 పోస్టులు ఉన్నాయి.

అర్హత: ఎకనామిక్ సర్వీస్‌కు పీజీ(ఎకనామిక్స్/అప్లయిడ్ ఎకనామిక్స్/బిజినెస్ ఎకనామిక్స్/ఎకనామెట్రిక్స్); స్టాటిస్టికల్ సర్వీస్‌కు డిగ్రీ(స్టాటిస్టిక్స్/మేథమెటికల్ స్టాటిస్టిక్స్/అప్లయిడ్ స్టాటిస్టిక్స్) లేదా పీజీ(స్టాటిస్టిక్స్/మేథమెటికల్ స్టాటిస్టిక్స్/అప్లయిడ్ స్టాటిస్టిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.

పరీక్ష వివరాలు

- ఇందులో రాత పరీక్ష, వైవా-వోస్ అనే రెండు పార్ట్‌లు ఉంటాయి. రాత పరీక్షకు 1000 మార్కులు, వైవాకు 200 మార్కులు నిర్దేశించారు.
- ఇండియన్ ఎకనామిక్ సర్వీస్‌కు నిర్వహించే రాత పరీక్షలో జనరల్ ఇంగ్లీష్, జనరల్ స్టడీస్ సబ్జెక్టులకు ఒక్కోదానికి 100 మార్కులు; జనరల్ ఎకనామిక్స్-1, జనరల్ ఎకనామిక్స్-2, జనరల్ ఎకనామిక్స్-3 సబ్జెక్టులకు ఒక్కోదానికి 200 మార్కులు నిర్దేశించారు. ఒక్కో సబ్జెక్టుకు 3 గంటల సమయం ఇస్తారు.
- ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్‌కు నిర్వహించే రాత పరీక్షలో జనరల్ ఇంగ్లీష్, జనరల్ స్టడీస్ సబ్జెక్టులకు ఒక్కోదానికి 100 మార్కులు, మూడు గంటల పరీక్ష సమయం కేటాయించారు. స్టాటిస్టిక్స్-1(ఆబ్జెక్టివ్), స్టాటిస్టిక్స్-2(ఆబ్జెక్టివ్) సబ్జెక్టులకు ఒక్కోదానికి 200 మార్కులు, రెండు గంటల పరీక్ష సమయం నిర్దేశించారు. స్టాటిస్టిక్స్-3(డిస్క్రిప్టివ్), స్టాటిస్టిక్స్-4 (డిస్క్రిప్టివ్) సబ్జెక్టులకు ఒక్కోదానికి 200 మార్కులు, మూడు గంటల పరీక్ష సమయం నిర్దేశించారు.
- **దరఖాస్తు ఫీజు:** రూ.200(మహిళలు, దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)
- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఏప్రిల్ 30
- **ఎగ్జామ్ తేదీ:** జూన్ 21
- **వెబ్‌సైట్:** www.upsc.gov.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/JesXJhలో చదవండి.

ఏపీ డీఎస్సీ ఎస్‌జీటీ మోడల్ ప్రశ్నలు

తెలుగు కంటెంట్ & మెథడాలజీ

1. 'భార్య' పదానికి పర్యాయపదాలు గుర్తించండి
   1) సతి 2) కళత్రం 3) దార 4) పైవన్నీ
2. 'అంగం' పదానికి నానార్థాలు ఎన్నుకోండి
   1) అవయవం 2) భాగం 3) శరీరం 4) పైవన్నీ
3. 'ప్రాణులకు జీవనాధారమైనవాడు' అనే వ్యుత్పత్తినిచ్చే పదం?
   1) అనంతుడు 2) అనిహుడు 3) అనీశుడు 4) అనిలుడు
4. పుట్టెడు శనగల్లో ఒకటే రాయి? ఈ పొడుపునకు విడుపు?
   1) సీతాఫలం 2) చుక్కల్లో చంద్రుడు 3) అగ్గిపెట్టె 4) ఆకాశంలో నక్షత్రం
5. కింది వాటిలో సర్వనామాన్ని గుర్తించండి
   1) మేము 2) లత 3) చెట్టు 4) బడి
6. క నుంచి మ వరకు ఉన్న హల్లులకు గల పేరు?
   1) స్పర్శాలు 2) స్థిరాలు 3) ఊష్మాలు 4) సరళాలు
7. కింది వాటిలో ఉపవిభక్తులు అని వేటిని అంటారు?
   1) ఇ, టి, తి 2) య, వ, ర 3) అ, ఈ, ఏ 4) పైవన్నీ
8. వధూపేతుడు పదాన్ని విడదీయగా వచ్చిన రూపం
   1) వధు + ఉపేతుడు
   2) వధు + ఊపేతుడు
   3) వధూ + ఊపేతుడు
   4) వధూ + ఉపేతుడు
9. కింది వాటిలో ద్విగు సమాసాన్ని గుర్తించండి
   1) ఏడు ద్వారాలు 2) మూడు కన్నులు 3) పంచ పాండవులు 4) పైవన్నీ
10. మండే ఎండ నిప్పుల కొలిమా? అన్నట్లు ఉంది- ఇందులో ఉన్న అలంకారాన్ని గుర్తించండి
    1) ఉపమాలంకారం 2) యమకాలంకారం 3) రూపకాలంకారం 4) ఉత్ప్రేక్షాలంకారం
11. కింది వాటిలో సరికాని దాన్ని గుర్తించండి
    1) సమ్యక్‌దృష్టి- UUUI
    2) కారకముల్- UIIU
    3) చదువుచున్- IIIIU
    4) మర్కటము- UIII
12. సమప్రాధాన్యం గల రెండు గాని అంతకంటే ఎక్కువ వాక్యాలు కాని కలిస్తే వాక్యం ఏర్పడుతుంది
    1) సామాన్య వాక్యం 2) సంయుక్త వాక్యం 3) సంశ్లిష్ట వాక్యం 4) సంక్లిష్ట వాక్యం
13. భావితరాల వారికి మన భావాలను అందించేందుకు సమస్యలను పదిమందికి తెలిసేలా పత్రికల్లో ప్రచారం చేసేందుకు అవసరమయ్యే నైపుణ్యం?
    1) లేఖనం 2) పఠనం 3) భాషణం 4) శ్రవణం
14. కిండర్ గార్టెన్ పద్ధతిని ప్రవేశపెట్టిన విద్యావేత్త?
    1) బ్లూమ్ 2) కాల్డ్‌వెల్ 3) ఫ్రోబెల్ 4) గలిక్
15. విద్యాపరంగా ఊహాజనిత సుదూర గమ్యాలు?
    1) విద్యాదర్శాలు 2) విద్యోద్దేశాలు 3) విద్యాలక్ష్యాలు 4) విద్యాస్పష్టీకరణలు
16. ప్రథమ భాషగా తెలుగు బోధనోద్దేశం?
    1) భాషా సంస్కృతిని, భాషీయుల సంస్కృతిని పరిచయం చేయడం
    2) శ్రవణ, భాషణ, పఠన, లేఖన సామర్థ్యాలను పెంచి భాషపై పట్టు కలిగించడం
    3) శ్రవణ, భాషణ, పఠన, లేఖన నైపుణ్యాలకు కావాల్సిన సాధారణ పరిజ్ఞానం కలిగించడం
    4) దైనందిన వ్యవహారాలను తెలుగులో నిర్వహించే జ్ఞానం ఉండడం
17. పద్య బోధన ప్రధాన ఉద్దేశం?
    1) భాషా సంపదను పెంపొందించడం
    2) విద్యార్థుల్లో రసానందాన్ని కలిగింపజేయడం
    3) భాషలోని నుడికారాన్ని తెలుసుకునేటట్లు చేయడం
    4) విషయ పరిజ్ఞానానికి తోడ్పడడం
18. విద్యా సాంకేతిక శాస్త్రం అనే భావనను మొదట ప్రవేశపెట్టింది?
    1) డేవిడ్ టేలర్ 2) చార్లెస్ బాబేజ్ 3) ఎడ్గార్ డేల్ 4) బోస్టన్
19. 'భాషామేళాలు' పాఠశాలల్లో నిర్వహించడం వలన కలిగే ప్రయోజనం?
    1) పాఠశాల కార్యక్రమాలను తల్లిదండ్రులకు వివరించుట
    2) పాఠశాల కీర్తి ప్రతిష్ఠలు పెంచుట
    3) విద్యార్థుల్లో భాషాభివృద్ధి జరుగుట
    4) ఉపాధ్యాయుల నైపుణ్య పరీక్షణం
20. విద్యార్థులను సమగ్రంగా మూల్యాంకనం చేయాలని అలాగే వారి యోగ్యతా పత్రాల్లో విద్యార్థులు ఉత్తీర్ణులా, అనుత్తీర్ణులా అనే అంశం ఉండకూడదని సూచించిన కమిషన్?
    1) మొదలియార్
    2) కొఠారీ
    3) ఈశ్వరీభాయి పటేల్ కమిటీ
    4) రాధాకృష్ణన్

ఇంగ్లీష్ కంటెంట్ & మెథడాలజీ

21. Match following Poet/Author with their Poem/Lesson

Poet/Author	Poem/Lesson
1. T.S.ELIOT	a) Bepin Chaudhury's Lapse of Memory (Lesson)
2. SATYAJIT RAY	b) The Lat Bargain(poem)
3. RABINDRANATH	c) The Summit TAGORE Within (Lesson)
4. H.P.S.AHLUWALIA	d) Macavity: The Mystery Cat(Poem)

1) 1-d, 2-c, 3-b, 4-a 2) 1-c, 2-a, 3-d, 4-b
3) 1-d, 2-a, 3-b, 4-a 4) 1-b, 2-c, 3-d, 4-a

22. When was Frank Flynn born?
    1) 16 November 1906 2) 6 December 1906
    3) 26 October 1916 4) 16 October 1916
23. Which of the following were written by William Griffis?
    a) Dutch Fairy Tales for Young b) Belgian Fairy Tales
    c) Welsh Fairy Tales d) The Malkado's Empire
    e) Corea:The Hermit Nation
    1) a, b, c 2) b, c, d 3) a, b, d, e 4) a, b, c, d, e
24. Techniques can be used in note making......
    1) Use abbreviations 2) Use color and image
    3) Use keywords 4) all above
25. What is a 'Biography'?
    1) A Life story written by another person
    2) A Life story that tells the life of some persons
    3) A self-written life story
    4) A life story made into film by the person him/herself
26. Mrs. Sudha Murthy the chairperson of Infosys has written her husband Narayana Murthy's life story. What type of book is it?
    1) Biography 2) Travel Book
    3) Autobiography 4) Memoir
27. Choose the noun phrase with the correct order of adjectives
    1) A dirty black crow 2) A crow dirty black
    3) A crow black dirty 4) A black dirty crow
28. Choose the correct expression with the correct order of adjectives
    1) A silk nice saree 2) A nice silk saree
    3) A saree nice silk 4) A silk saree nice

సమాధానాలు

1) 4 2) 4 3) 4 4) 2 5) 1 6) 1
7) 1 8) 4 9) 4 10) 4 11) 3
12) 2 13) 1 14) 3 15) 1 16) 2
17) 2 18) 1 19) 3 20) 2 21) 3
22) 2 23) 4 24) 4 25) 1 26) 1
27) 1 28) 2



ఆకిశెట్టి వెంకటస్వామి,
సీనియర్ ఫ్యాకల్టీ

హీరో రామ్ చరణ్‌కు 'గౌరవ డాక్టరేట్'



చెన్నై, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): హీరో రామ్‌చరణ్‌కు చెన్నైలోని వేల్స్ యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేయనుంది. చిత్రపరిశ్రమతో పాటు సమాజానికి ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ డాక్టరేట్‌ను ప్రదానం చేయనున్నట్టు వేల్స్ విశ్వవిద్యాలయం గురువారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొంది. ఈ నెల 13 సాయంత్రం 4 గంటలకు చెన్నై పల్లావరంలోని వేల్స్ క్యాంపస్‌లో జరిగే యూనివర్శిటీ 14వ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ టీజీ సీతారామ్ పాల్గొని ఈ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేస్తారు. ఈ స్నాతకోత్సవంలో రామ్ చరణ్‌తో పాటు చంద్రయాన్-3 ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ పి.వీరముత్తువేల్, త్రివిట్రన్ హెల్త్‌కేర్ మేనేజింగ్ డైరెక్టర్, ఫౌండర్ ఛైర్మన్ డాక్టర్ జీఎస్‌కే వేలు, టేబుల్ టెన్నిస్ ప్లేయర్ పద్మశ్రీ శరత్ కుమల్ అచంటలకు కూడా ఈ గౌరవ డాక్టరేట్‌లను ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి వేల్స్ యూనివర్శిటీ చాన్సెలర్ డాక్టర్ ఐసరి కె.గణేశ్ అధ్యక్షత వహించనున్నారు.

వార్‌కు రెడీ



జూనియర్ ఎన్టీఆర్ 'వార్ 2' సెట్స్‌లోకి అడుగుపెట్టారు. గురువారం ముంబైలో ఆయన తన పాత్రకు సంబంధించిన షూటింగ్ మొదలుపెట్టారు. దీనికి సంబంధించిన వీడియో, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

ఇందులో ఎన్టీఆర్ గూఢచారి పాత్రలో కనిపించనున్నారు. హీరోగా ఆయనకు ఇది తొలి హిందీ చిత్రం. వచ్చే ఏడాది ఆగస్టు 15న 'వార్ 2' ప్రేక్షకుల ముందుకు రానుంది. 'వార్'కు సీక్వెల్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో హృతిక్‌రోషన్ మరో హీరోగా నటిస్తున్నారు. కియారా అద్వాణీ కథానాయిక. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తోంది.

40 ఏళ్ల తర్వాత...



40 ఏళ్ల తర్వాత ఓ భారతీయ చిత్రం అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. 'ఆల్ వుయ్ ఇమాజిన్ ఆజ్ లైట్' అనే చిత్రం ప్రతిష్ఠాత్మక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లోనే అత్యంత ఉన్నత పురస్కారమైన 'గోల్డెన్ పామ్'కు పోటీపడుతోంది. మెయిన్ సెగ్మెంట్‌లో ఎంపికై అవార్డు రేసులో ఉన్న ఈ చిత్రాన్ని భారతీయ దర్శకుడు పాయల్ కపాడియా తెరకెక్కించారు. కేన్స్ చిత్రోత్సవ అధ్యక్షుడు, ఇరిస్ నాబ్‌లోచ్ గురువారం ఫ్రాన్స్‌లో జరిగిన ఓ లైవ్ మీడియా కాన్ఫరెన్స్‌లో 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు వివిధ కేటగిరీల్లో ప్రదర్శనకు ఎంపికైన చిత్రాలను ప్రకటించారు. ఇందులో భారత సంతతికి చెందిన బ్రిటీష్ ఫిల్మ్ మేకర్ సంధ్య సూరి చిత్రం 'సంతోష్' మరో కేటగిరిలో ఎంపికైంది. ఫిల్మ్ మేకింగ్‌లో దిగ్గజాలైన 19 మంది విదేశీ దర్శకుల చిత్రాలతో పాటు 'ఆల్ వుయ్ ఇమాజిన్ ఆజ్ లైట్' చిత్రాన్ని మే 14 నుంచి 25 మధ్యన ప్రదర్శిస్తారు. 2021లో పాయల్ కపాడియా దర్శకత్వం వహించిన 'ఏ నైట్ ఆఫ్ నోయింగ్ నథింగ్' డాక్యుమెంటరీ, కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో గోల్డెన్ ఐ అవార్డును గెలుచుకోవడం విశేషం. 'ఆల్ వుయ్ ఇమాజిన్ ఆజ్ లైట్' చిత్ర కథాంశం ఇద్దరు మహిళా నర్సుల జీవితంలో జరిగిన కొన్ని సంఘటనల చుట్టూ తిరుగుతుంది. కాగా, చివరిసారిగా 1983లో మృణాల్‌సేన్ దర్శకత్వం వహించిన ఖర్జీ చిత్రం ఈ కేటగిరీలో పోటీ పడింది.

బ్యాంక్ క్యాషియర్ కహానీ



వివిధ భాషల్లో విభిన్న చిత్రాలు చేస్తూ దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు దుల్కర్ సల్మాన్ తాజా చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రాన్ని సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం టీజర్‌ను రంజాన్ సందర్భంగా విడుదల చేశారు. ఇందులో బ్యాంక్ క్యాషియర్‌గా ఇంతకుమునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో దుల్కర్ కనిపించారు. ఒక సాధారణ వ్యక్తి అసాధారణ స్థాయికి ఎలా చేరుకున్నాడు అనే ఆసక్తిని రేకెత్తిస్తూ రూపొందించిన టీజర్ ఆకట్టుకుంటోంది. టీజర్‌లో దుల్కర్ పలికిన సంభాషణలు, ఆసక్తిని పెంచుతున్నాయి. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో విడుదలయ్యే ఈ చిత్రానికి సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్, ఛాయాగ్రహణం: నిమిష్ రవి, ఎడిటింగ్: నవీన్ నూలి,

విశ్వం.. విధ్వంసం



కల్యాణ మండపంలో పెళ్లి జరుగుతోంది. పురోహితుడు పెళ్లి మంత్రాలు చదువుతున్నాడు. వాద్య బృందం రకరకాల వాయిద్యాలతో సందడి చేస్తోంది. మరో పక్క విందు కోసం రుచికరమైన ఆహార పదార్థాలను చెఫ్‌లు సిద్ధం చేస్తున్నారు. ఇంతలో గిటార్ బ్యాగ్‌ని భుజాన వేసుకుని అక్కడికి వచ్చాడు. ఒక చోట ఆగి ఆ బ్యాగ్ ఓపెన్ చేశాడు. అందులోంచి గిటార్‌ను కాదు.. మెషిన్ గన్‌ను తీసుకుని వధువరులతో సహా అందరినీ కాల్చడం ప్రారంభించాడు. వాళ్లంతా నేలకు ఒరిగిన తర్వాత అక్కడి ఫుడ్‌ని ఆస్వాదిస్తూ 'దానే దానే పే లిఖా .. ఖానే వాలే కా నామ్.. ఇస్పే లిఖా మేరా నామ్' అన్నాడు. ఎవరతను? పెళ్లిమంటపంలో ఎందుకీ విధ్వంసం సృష్టించాడు? ఈ ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే కొన్ని రోజులు ఆగాల్సిందే. గోపీచంద్ హీరోగా శ్రీను వైట్ల దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న చిత్రానికి 'విశ్వం' అని పేరు పెట్టి విడుదల చేసిన ఫస్ట్ స్ట్రైక్ వీడియోలో మాటర్ ఇది. ఈ చిత్రానికి స్ర్కీన్‌ప్లే: గోపీమోహన్, సంగీతం: చైతన్ భరద్వాజ్, ఛాయాగ్రహణం: గుహన్, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల, నిర్మాతలు: టీజీ విశ్వప్రసాద్, వేణు దోనేపూడి.



ఈ ప్రచారాన్ని.. అరికట్టాల్సిందే!

తెలుగు సినీ పరిశ్రమలోని అగ్రనిర్మాతల్లో దిల్‌రాజు ఒకరు. ఇటీవల ఆయన నిర్మించిన 'ఫ్యామిలీ స్టార్' సినిమా విడుదలయింది. చాలా ప్రాంతాల్లో సినిమా చూసి ఎంతో మంది బాగుందన్నారు. కానీ సినిమా విడుదలకు ముందే కొన్ని యూట్యూబ్ రివ్యూలు వచ్చేశాయి. సినిమా బాగోలేదనే ప్రచారం విస్తృతంగా జరిగింది. ఈ కారణంగా సినిమా ఓపెనింగ్స్ దెబ్బ తిన్నాయి. దీంతో దిల్‌రాజే స్వయంగా మైక్ పట్టుకొని- 'పబ్లిక్ ఓపీనియన్' అడిగి సోషల్ మీడియాలో పెట్టారు. తమను కావాలని టార్గెట్ చేశారని- ఫ్యామిలీ స్టార్ హీరో విజయ్ దేవరకొండ మేనేజర్ అనురాగ్ పర్వతనేని పోలీసు కేసు పెట్టారు. ఒక సినిమా జయాపజయాలను ప్రభావితం చేసే శక్తి సోషల్ మీడియాకు ఉందా? ఎవరైనా కావాలని సోషల్ మీడియాలో ఇలాంటి పనులు చేస్తే ఏం చేయాలి? ఈ అంశాలపైనే ప్రస్తుతం ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది. (పూర్తి కథనం ఈ - పేపర్‌లో)

దాసరి పురస్కారాలు



ప్రముఖ దర్శకుడు దాసరి నారాయణరావు జయంతి సందర్భంగా ఆయన పేరిట పురస్కారాలు ఇవ్వడానికి దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, రేలంగి నరసింహారావు, నిర్మాత సి. కల్యాణ్, బీఎస్ఎన్ సూర్యనారాయణల ఆధ్వర్యంలో ఓ కమిటీ ఏర్పడింది. మే 5న శిల్ప కళావేదికలో దాసరి నారాయణరావు జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు కమిటీ తెలిపింది. 'దర్శకరత్న డి.ఎన్.ఆర్ ఫిల్మ్ అవార్డ్స్' పేరుతో పురస్కారాలు అందజేస్తున్నట్లు వారు తెలిపారు. పలు విభాగాల్లో విశేష కృషి చేసిన సినీ ప్రముఖులను ఎంపిక చేసి పురస్కారాలు అందిస్తామని తమ్మారెడ్డి భరద్వాజ చెప్పారు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/MYAMblh లో చదవండి.


లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరుతున్న ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు కట్టెపోగు బసవరావు

టీడీపీలోకి వలసల పరంపర..

● నారా లోకేశ్ సమక్షంలో పలువురి చేరికలు

మంగళగిరి, ఏప్రిల్ 11: టీడీపీలోకి వలసల పరంపర కొనసాగుతోంది. మంగళగిరిని దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతానన్న లోకేశ్ హామీకి నియోజకవర్గంనుంచి పెద్దఎత్తున స్పందన కనిపిస్తోంది. లోకేశ్ ఇస్తున్న ఈ నినాదానికి ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా టీడీపీలోకి చేరిపోతున్నారు. తాజాగా, ముఖ్యమంత్రి జగన్‌కు సన్నిహితునిగా వున్న ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు కట్టెపోగు బసవరావు కూడ టీడీపీ కండువాను కప్పుకున్నారు. ఆయనతోపాటు మరో పదిమంది అనుచరులు కూడా ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో లోకేశ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ లోకేశ్ పసుపు కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బసవరావు గతంలో జగన్‌కు సంఘీభావంగా ఇడుపులపాయ నుంచి విశాఖవరకు రెండువేల కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక జగన్ విధానాలతో విభేదించి ఎస్సీ కమిషను సభ్యత్వానికి రాజీనామా చేశారు. చంద్రబాబు నేతృత్వంలోనే దళితుల అభ్యున్నతి సాధ్యమని నమ్మి టీడీపీలో చేరుతున్నట్టు ఆయన ప్రకటించారు. వీరితోపాటు తాడేపల్లి రూరల్ మండలం ఉండవల్లికి చెందిన లంకా భువన శేషగిరి, చరణ్, కె.ఫణిశర్మ ఆధ్వర్యంలో మరో ఇరవైమంది టీడీపీలో చేరిపోయారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. ఎస్సీల సంక్షేమం కోసం గత టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 27 పథకాలను రద్దు చేసిన దళిత ద్రోహి జగన్‌రెడ్డని మండిపడ్డారు. జగన్ పాలనలో రాష్ట్రంలో ఇప్పటివరకు 188 దళితులు వూచకోతకు గురయ్యారన్నారు. దళితులను చంపి డోర్ డెలివరీ చేసిన అనంతబాబు వంటి వారిని పక్కన కూర్చోబెట్టుకుని జగన్ దళితుల ఆత్మభిమానాన్ని దెబ్బకొట్టారన్నారు. రోజూ రాష్ట్రంలో ఏదో ఒకచోట దళితులపై దాడులు కొనసాగుతూనే వున్నాయన్నారు. తాము అధికారంలోకి వచ్చాక దళితులకు పూర్తి రక్షణ కల్పిస్తామని, దళితులపై దాడులకు తెగబడినవారిపై కఠినచర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వ హయాంలో దళితులకు అమలుచేసిన సంక్షేమ పథకాలన్నింటిని తిరిగి పునరుద్ధరిస్తామని, ఎస్సీ కార్పొరేషన్‌ను బలోపేతంచేసి స్వయం ఉపాధి రుణాలను అందజేస్తామని లోకేశ్ చెప్పారు.

వేడెక్కిన గురజాల రాజకీయం

పిడుగురాళ్ల, ఏప్రిల్ 11: రానురాను గురజాల రాజకీయం వేడెక్కుతుంది. అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల సవాల్ ప్రతిసవాల్‌తో రంజుగా మారింది. గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డికి.. మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు విసిరిన సవాల్ వైసీపీ నేతలను ఖంగుతినిపించింది. ఈసారి ఎన్నికల్లో గెలవకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని యరపతి నేని సవాల్ విసిరారు. ఈసవాల్‌ను వైసీపీ అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి స్వీకరించాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న కాసు మహేష్‌రెడ్డి కూడా 2019లో జరిగిందే రిపీట్ అవుతుందని, ఈ ఎన్నికల్లో తానే గెలిచి యరపతినేనిని గుంటూరు పంపిస్తానని, ఓడిపోతే తానూ రాజకీయాలనుంచి తప్పుకుంటానని కాసు మహేష్‌రెడ్డి ప్రతిసవాల్ విసరడం చర్చనీయాంశంగా మారింది. మొత్తం మీద గురజాల రాజకీయ వాతావరణం హీటెక్కింది.

నేడు బొల్లాపల్లికి నారా భువనేశ్వరి రాక

బొల్లాపల్లి, ఏప్రిల్ 11: నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నారా భువనేశ్వరి శుక్రవారం ఉదయం 10 గంటలకు మండలంలోని రేమిడిచర్లకు రానున్నారు. అక్రమ కేసులతో చంద్రబాబును జైలుకు పంపటాన్ని తట్టుకోలేక మనోవేదనతో మృతి చెందిన బొల్లాపల్లి మండలం రేమిడిచర్ల గ్రామానికి చెందిన టీడీపీ వీరాభిమాని షేక్ హుస్సేన్ సాహెబ్ కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించనున్నట్టు పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మహమ్మద్ ప్రవక్త బోధనలు స్ఫూర్తిదాయకం

● ముస్లింలకు ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటాం
● పెమ్మసాని చంద్రశేఖర్, మొహ్మద్ నసీర్


ఈద్గాలో ప్రార్థన చేస్తున్న పెమ్మసాని, నసీర్, డేగల

గుంటూరు,ఏప్రిల్11 (ఆంధ్రజ్యోతి): మహమ్మద్ ప్రవక్త బోధనలు స్ఫూర్తిదాయకమని గుంటూరు పార్లమెంటు కూటమి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, తూర్పు నియోజకవర్గ అభ్యర్థి మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పాత బస్టాండ్ సెంటర్లో మొమ్మడెన్ ఈద్గాహ్, ఆంధ్ర ముస్లిం కళాశాల ఈద్గాలో జరిగిన ఈద్- ఉల్- ఫితర్ ప్రత్యేక ప్రార్థనలో పెమ్మసాని, నసీర్, డేగల ప్రభాకర్ పాల్గొన్నారు. ముస్లిం చిన్నారులతో ఫొటోలు దిగి సందడిచేశారు. ఈసందర్భంగా నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ అల్లా ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించానన్నారు. ముస్లింలకు ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటూ వారి మనోభావాలకు భంగం కలవకుండా చూసుకుంటామని వారి సమస్యల పోరాటానికి ఏ సమయంలోనైనా అందుబాటులో ఉంటూ వాటి పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. ముస్లింల సంక్షేమం అభివృద్ధి చంద్రబాబు ప్రభుత్వం వల్లే సాధ్యమన్నారు. ముస్లింలను గౌరవించే పార్టీ టీడీపీ అని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో ముస్లింలంతా గుంటూరు తూర్పు నియోజకవర్గ అభ్యర్థిగా తనను, పార్లమెంట్ అభ్యర్థి అయిన పెమ్మసాని చంద్రశేఖర్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని, ప్రజలకు సేవ చేసుకునే అదృష్టాన్ని తమకు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, సయ్యద్ ముజీబ్, సయ్యద్ షబ్బీర్, ఆరిఫ్, గుంటూరు తూర్పు మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.


ముస్లిం చిన్నారులతో ఫొటోలు దిగుతున్న పెమ్మసాని, నసీర్

ప్రణాళికాబద్ధంగా గ్రామాల అభివృద్ధి

● సంగంజాగర్లమూడిలో పెమ్మసాని


మాట్లాడుతున్న పెమ్మసాని చంద్రశేఖర్, పక్కన నాదెండ్ల మనోహర్

తెనాలి రూరల్, ఏప్రిల్11: మౌలిక సదుపాయాలు కల్పించుకుని పట్టణాలకు దీటుగా గ్రామాలను తీర్చిదిద్దుకుందామని రానున్న ఎన్నికల్లో ఉమ్మడి పార్టీల అభ్యర్థులను గెలిపించుకోవాలని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి పార్టీల ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గురువారం ఉమ్మడి పార్టీల ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌లు మండలంలోని సంగంజాగర్లమూడిలో గ్రామస్తులు, పార్టీశ్రేణులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామాల్లో కనీస అభివృద్ధికి కూడా నోచుకోలేదని రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉందని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు రైతాంగానికి మేలు చేసేలా ప్రణాళికా బద్ధంగా ముందుకు నడుస్తామన్నారు. ఆరుగాలం శ్రమించి పంటలు పండించే అన్నదాతల కుటుంబాలకు తామంతా అండగా నిలుస్తామని చెప్పారు. వైసీపీ పాలనలో వ్యవసాయం దండగ అంటూ అన్నదాతలు పలు ప్రాంతాల్లో వ్యవసాయం చేయకుండా క్రాప్ హాలీడేస్ ప్రకటించిన తీరు తనను ఎంతో బాధించిందన్నారు. మరికొన్ని రోజులు ఓపికగా ఉంటే ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందని రాష్ట్రానికి, రైతాంగానికి, అన్ని రకాల వృత్తిదారులకు మంచి జరగబోతుందన్నారు. తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న నాదెండ్ల మనోహర్‌ను గాజు గ్లాసు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని, ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న తనకు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పెమ్మసాని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయనాగలక్ష్మి, అన్నాబత్తుని జయలక్ష్మి పలువురు ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రేపు టీడీపీలోకి మాజీ ఎమ్మెల్యే రావి

● చంద్రబాబు సమక్షంలో ప్రత్తిపాడులో చేరేందుకు సన్నాహాలు


రావి వెంకటరమణ

గుంటూరు, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): మాజీ శాసనసభ్యులు రావి వెంకటరమణ శనివారం టీడీపీలో చేరనున్నారు. ఇప్పటికే ఆయన యువనేత నారా లోకేశ్‌ను కలిసి పార్టీలో చేరనున్నట్లు చెప్పిన విషయం తెలిసిందే. ప్రజాగళంయాత్రలో భాగంగా టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబునాయుడు ఈనెల 13న ప్రత్తిపాడులో జరిగే బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. ఈవేదికద్వారా వెంకటరమణ టీడీపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. రమణ వైసీపీ పొన్నూరు ఇన్‌చార్జిగా వ్యవహరించి 2014 ఎన్నికల్లో ఆపార్టీ తరపున పోటీచేసి ఓటమి పాలయ్యారు. తిరిగి 2019 ఎన్నికల్లో ఆయనకు టికెట్ నిరాకరించారు. ఆ ఎన్నికల్లో పొన్నూరు నుంచి గెలుపొందిన కిలారి రోశయ్యకు, రమణకు మధ్య సఖ్యత కుదరలేదు. ఇదే సమయంలో ఎమ్మెల్యే రోశయ్య వ్యవహారశైలి నచ్చక వైసీపీలోని ఒక వర్గం ఆయనపై తిరుగుబాటు చేసింది. అయితే ఈ గొడవలకు రమణను బాధ్యుడిగా చేసి పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అప్పటి నుంచి ఆయన వైసీపీకి దూరంగా ఉంటూ వచ్చారు. ఈ నేపథ్యంలో టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, ప్రత్తిపాడు, పొన్నూరు టీడీపీ అభ్యర్థులు బి.రామాంజనేయులు, ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్‌లు చొరవ తీసుకొని టీడీపీలో చేరేందుకు ఒప్పించి ముందుగా యువనేత లోకేశ్ వద్దకు తీసుకెళ్ళారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే తగిన ప్రాధాన్యం ఇస్తామని లోకేశ్ హామీ ఇవ్వటంతో అంగీకరించిన రమణ, చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరబోతున్నారు.


తమ పార్టీ కార్యకర్తలకే కండువాలు కప్పి పార్టీలోనికి చేర్చుకుంటున్న బలసాని, పక్కనే వలంటీర్లు సర్కిల్ చేసిన వ్యక్తులు

వైసీపీలో ఉత్తుత్తి చేర్పులు

● తమ పార్టీ వారికే కండువాలు కప్పి డాబులు
● వైసీపీ అభ్యర్థితో వంగిపురం వలంటీర్లు చెట్టాపట్టాల్

ప్రత్తిపాడు, ఏప్రిల్ 11: తమ పార్టీలోకి పెద్ద ఎత్తున ప్రజలు చేరుతున్నారంటూ వైసీపీ నేతలు బీరాలు పలుకుతున్నారు.. అసలు విషయం ఏమంటే తమ పార్టీ వారికే కండువాలు కప్పి టీడీపీ, జనసేన పార్టీల నుంచి వచ్చారంటూ ఊదర గొడుతున్నారు. వివరాల్లోకి వెళితే ప్రత్తిపాడు వైసీపీ అభ్యర్థి బలసాని కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని వంగిపురం గ్రామానికి చెందిన ముగ్గురు టీడీపీ నుంచి వైసీపీలో చేరుతున్నట్లు ఫొటోలు వచ్చాయి. ఈ ఫొటోలు చూసిన వంగిపురం గ్రామానికి చెందిన టీడీపీ నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి శిఖా నవీన్‌తో పాటు పార్టీ నాయకులు బిత్తరపోయారు. ఈ ఫొటోలో కండువాలు కప్పుకుని ఉన్న తిరుమల అబ్రహాం, వంగిపురపు రజనీష్, అద్దంకి వినోద్ కుమార్‌లు తొలి నుంచి వైసీపీలో ఉన్న వారే. వీరిని పార్టీలోనికి చేర్చే ఉత్తుత్తి కార్యక్రమంలో అదే గ్రామానికి చెందిన వలంటీర్లు వరగాని విజయబాబు, వడ్లమూడి గంగరాజు ఉన్నారు. వారిని తక్షణమే విధుల నుంచి తప్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

కామన్ పరీక్షల పేపర్ లీకు

నరసరావుపేట లీగల్, ఏప్రిల్ 11: ఈనెల 6 నుంచి 18వ తేదీ వరకు జరగనున్న 8, 9 తరగతుల కామన్ పరీక్షలకు సంబంధించి పరీక్ష పేపర్‌ను సమాధానాలతో సహా ఓ యూట్యూబర్ లీక్ చేసినట్టు పల్నాడుజిల్లా డీఈవో ఎం.వెంకటేశ్వర్లు 1వ పట్టణ ఎస్‌ఐకు బుధవారం రాత్రి ఫిర్యాదు చేశారు. బోర్డు సొల్యూషన్ యూట్యూబ్ వారు పరీక్షలకు సంబంధించి ప్రశ్నపత్రాలను, వాటి సమాధాన పత్రాలను యూట్యూబ్‌లో వెల్లడించారని, వారిపై చట్టప్రకారం తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ మణికంఠ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

పొన్నూరుటౌన్, ఏప్రిల్11: పట్టణ శివారులోని కట్టెంపూడి వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువతి మృతి చెందింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం అమర్తలూరు మండలం ప్యాపర్రు గ్రామానికి చెందిన బి.జ్యోతి (26) వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తోంది. గురువారం ఉదయం వ్యవసాయ పనుల కోసం పొన్నూరు మండలం మంచాల గ్రామానికి ఆటోలో వస్తుండగా గుంటూరు వైపు నుంచి వస్తున్న గుర్తు తెలియని కారు ఆటోను ఢీ కొంది. ప్రమాదంలో ఆటోలో నుంచి జారిపడిన జ్యోతి తీవ్ర గాయాలపాలైంది. గుంటూరు తరలించగా చికిత్స పొందుతూ జ్యోతి మృతి చెందింది. ప్రమాదంపై రూరల్ పోలీసులు విచారిస్తున్నారు.

బస్సులన్నీ సిద్ధం సభకు..

● 1187 ఆర్టీసీ సర్వీసుల కేటాయింపు
● గురువారం మధ్యాహ్నమే తరలివెళ్లిన వైనం
● నడి ఎండలో ప్రయాణికులకు చుక్కలు..
● ప్రైవేటు వాహనాలే దిక్కు

గుంటూరు, ఏప్రిల్ 11: ముఖ్య మంత్రి జగన్ సేవలో ఆర్టీసీ తరిస్తోంది. ఆయన ఏర్పాటుచేసే సభలంటే చాలు ఆర్టీసీ అధికారులు డిపోల్లో ఉన్న బస్సులను తరలిస్తున్నారు. ఆర్టీసీ అధి కారులు ప్రయాణికుల ఇబ్బందులను ఏమాత్రం పట్టించుకోవడంలేదు. సిద్ధం సభ ఎక్కడ జరిగినా అక్కడకు జనాల్ని తరలించేందుకు పెద్ద సంఖ్యలో బస్సులను కేటాయిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం జగన్ పర్యటనలంటేనే సామాన్య ప్రజలతో పాటు ఆర్టీసీ ప్రయాణికులు బెంబేలెత్తిపోతున్నారు. గతవారం నుంచి జరుగుతున్న సిద్ధం సభలకు ఉమ్మడి గుంటూరుజిల్లా పరిధిలోని డిపోల నుంచి పెద్ద సంఖ్యలో బస్సులను కేటాయించారు. దీంతో డిపోల్లో బస్సులు లేక.. ప్రయాణికులు ప్రత్యక్ష నర కాన్ని చవిచూశారు. తాజాగా శుక్ర వారం గుంటూరు సమీపంలోని ఏటు కూరు జాతీయ రహదారి వద్ద జరగనున్న మేమంతా సిద్ధం సభకు సంబంధించి జన సమీకరణ కోసం 1187 బస్సులను సిద్ధం చేశారు. గురువారం మధ్యాహ్నం నుంచే కేటాయిం చిన ఆయా బస్సులు గమ్యస్థానాలకు చేరుకున్నాయి. గుంటూరు జిల్లాలోని ఐదు డిపోల నుంచి 200 బస్సులు, నెల్లూరు 250, ప్రకాశం 210, పల్నాడు జిల్లా నుంచి 220, బాపట్ల 100, ఎన్టీఆర్ జిల్లా నుంచి మరో 100, కృష్ణా జిల్లా 107 మొత్తం 1187 సర్వీసులను తరలించినట్లు ఆర్టీసీ వర్గాలు తెలిపాయి. బాపట్ల, రేపల్లె, వేమూరు, మంగళగిరి, తెనాలి, గుంటూరు-1, గుంటూరు-2, తాడికొండ, ప్రత్తి పాడుతో పాటు ఇతర నియోజకవర్గాల నుంచి జన సమీకరణ కోసం ఈ బస్సులను కేటాయించినట్లు సమాచారం. డిపోల్లో ఉన్న పల్లె వెలుగు సర్వీసులన్నీ సిద్ధం సభకు తరలించారు. సామాన్య ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా ఆర్టీసీ యాజమాన్యం ఏ మాత్రం వెనుకాడటం లేదు.


వెంకటపాలెం శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

రాజధానిపై నిందలు వేయటం తగదు

● 1577వ రోజుకు రైతుల ఆందోళనలు

తుళ్ళూరు, ఏప్రిల్ 11: రాజధాని అమరావతికి భూములు త్యాగం చేసిన రైతులను సీఎం జగన్‌రెడ్డి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, మహిళలు చేస్తున్న ఆందోళనలు గురువారం నాటికి 1577వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాలు, ఇళ్ళ వద్ద నుంచి నిరసనలు ఆందోళనలు కొనసాగాయి. పలువురు రైతులు మాట్లాడుతూ అమరావతి రాజధానిని సీఎం జగన్‌రెడ్డి విస్మరించటం తగదన్నారు. జీవనాధారమైన భూములు రాజధాని కోసం ఇచ్చామన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చి రాజధాని అమరావతిని మూడు ముక్కల ఆటతో అభివృద్ధిని అటకెక్కించిదన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు.

రోడ్డు ప్రమాదంలో

భార్యాభర్తలు మృతి


ప్రమాదానికి గురైన కారును పరిశీలిస్తున్న పోలీసులు

వినుకొండటౌన్, ఏప్రిల్ 11: ప్రమాదవశాత్తు కారు చెట్టును ఢీ కొనడంతో భార్యాభర్తలు మృతి చెందగా, ఒకరు గాయపడిన ఘటన మండలంలోని కొత్తపాలెం గ్రామసమీపంలో గురువారం జరిగింది. మృతుల బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. నంద్యాల మండలం మునగాల గ్రామానికి చెందిన గంగారపురాజు(52), అతని భార్య శివలక్ష్మీ(45), కుమారుడు రాజేష్‌కలిసి గుంటూరు నుంచి స్వగ్రామం నంద్యాలకు బ్యాంకు పనులపై కారులో వెళుతున్నాడు. కొత్తపాలెం సమీపంలో కారు చెట్టును ఢీకొనడంతో గంగారపు రాజు, శివలక్ష్మీ అక్కడికక్కడే మృతిచెందగా, రాజేష్ కాళ్లు విరిగిపోయాయి. సమాచారం తెలుసుకున్న సీఐ ఘటనా ప్రాంతానికి చేరుకుని మృతదేహాలను వినుకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బంధువుల ఫిర్యాదుమేరకు కేసునమోదు చేశారు. పోస్టుమార్టం తర్వాత మృతదేహాలను అప్పగించారు.

కారులో నగదు మాయం.. ప్రమాదానికి గురైన కారులో ఉన్న రూ.లక్ష నగదు, మృతురాలి శరీరంపై బంగారు గొలుసు మాయమైనట్లు బంధువులు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో దొంగిలించి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.


చంద్రబాబు రోడ్‌షోకి స్థల పరిశీలన చేస్తున్న శ్రావణ్‌కుమార్, ఎమ్మెల్సీ మంతెన

రేపు తాడికొండలో చంద్రబాబు ప్రజాగళం సభ

తాడికొండ, ఏప్రిల్ 11: తాడికొండ నియోజకవర్గంలో ఈనెల 13న టీడీపీ మాజీ సీఎం చంద్రబాబునాయుడు ప్రజాగళం బహిరంగసభ జరుగుతుందని గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, తాడికొండ నియోజకవర్గ కూటమి అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్ తెలిపారు. గురువారం సాయంత్రం తాడికొండ అడ్డరోడ్డు సెంటర్‌లోని నాలుగురోడ్ల కూడలి, తాడికొండలోని ప్రధాన రహదారి ప్రదేశాలను ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు, సభ నిర్వహణ కమిటి కో-ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేశ్వర్లు, గౌతమ్ టీడీపీ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రోడ్ షో నిర్వహించి బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుంటూరు తూర్పు, పశ్చిమ, పత్తిపాడు, పెదకూరపాడు, మంగళగిరి, నియోజకవర్గాలకు దగ్గర తాడికొండ ఉండటం వలన ప్రజాగళం సభను ఏర్పాటు చేయటానికి షెడ్యూల్ ఖరారు చేసినట్లు తెలిపారు. 13వ తేదీ సాయంత్రం 4 గంటలకు బహిరంగ సభ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు తలశిల ప్రసన్నకుమార్, నేతలు కంచర్ల శివరామయ్య, నాయుడు ఓంకార్, జీ. మధుసూధనరావు, ఎడ్లూరి హనుమంతరావు, చిగురుపాటి అనూష్, నీలాల కృష్ణారావు, షేక్ సుభాని, సాంబశివరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సూపర్ 6 పథకాల ప్రచారంలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

ఐదేళ్లలో తొమ్మిది దఫాలు

కరెంటు చార్జీలు పెంచారు

● ఎన్నికల ప్రచారంలో చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి

చిలకలూరిపేట అర్బన్, ఏప్రిల్ 11: తన ఐదేళ్ల పాలనలో కరెంటు చార్జీలు పైసా కూడా పెంచని చంద్రబాబు కావాలో, తొమ్మిది సార్లు భారీ ఎత్తున విద్యుత్ చార్జీలు పెంచిన జగన్ కావాలో నిర్ణయం తీసుకోవాల్సింది మీరేనని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణంలోని మెయిన్ బజారు 17వ వార్డులో ఎన్నికల శంఖారావం, సూపర్ - 6 పథకాల పై ప్రత్తిపాటి ప్రచారం నిర్వహించారు. వ్యాపార వర్గాలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సాధికార సారథులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి స్థాయిలో కరెంటు బిల్లులు పెంచిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో మరొకరు లేరన్నారు. రాష్ట్రం మొత్తం మీద సగటున ఏడాదికి రూ.10వేల కోట్లకు పైగా కరెంటు చార్జీలు బాదారంటే ప్రజలపై ఏ స్థాయిలో భారం వేశారో అర్థం చేసుకోవచ్చన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి విజయం తప్పనిసరి అని ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ జనసేన సమన్వయ కర్త తోట రాజా రమేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

పొన్నూరుటౌన్, ఏప్రిల్11: ఇటీవల పొన్నూరు పట్టణంలో జరిగిన హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు తెనాలి డీఎస్పీ రమేష్ బాబు తెలిపారు. గురువారం అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో నిందితుడిని అరెస్టు చూపించారు. ఈ నెల 7వ తేదీన డీవీసీ కాలనీలో యాజలి గోపి హత్యకు గురైయాడు. హత్య కేసులో వల్లపు చైతన్యను అరెస్టు చూపించారు. యాజలి గోపి, చైతన్య మద్యం సేవించి గతంలో ఘర్షణ పడ్డారు. ఈ నేపథ్యంలో గోపి తనను హత్య చేస్తాడని అనుమానించిన చైతన్య మద్యం మత్తులో ఉన్న గోపిని రాయితో చితకబాది హత మార్చినట్లు డీఎస్పీ వెల్లడించారు. ఈ సమావేశంలో అర్బన్ సీఐ టి.భాస్కర్, రాజ్‌కుమార్, రూరల్ సీఐ కోటేశ్వరరావు, ఎస్‌ఐ భార్గవ్‌లు పాల్గొన్నారు.


ఇంద్రప్రస్థం నాటిక బృందానికి బహుమతి అందచేస్తున్న అతిథులు, నిర్వాహకులు

ముగిసిన జాతీయస్థాయి నాటికల పోటీలు

● ఇంద్రప్రస్థం నాటికకు ప్రథమ బహుమతి

యడ్లపాడు, ఏప్రిల్ 11: యడ్లపాడు పుచ్చలపల్లి సుందరయ్య కళాపరిషత్, లింగారావుపాలెం కొండవీటి కళాపరిషత్‌లు సంయుక్తంగా ఈ నెల 7 నుంచి నిర్వహిస్తున్న జాతీయస్థాయి నాటికల పోటీలు బుధవారం రాత్రి ముగిశాయి. 7, 8 తేదీల్లో లింగారావుపాలెంలోని కళావేదికపైన, 9, 10 తేదీల్లో యడ్లపాడులోని పుచ్చలపల్లి సుందరయ్య కళాప్రాంగణంలోని ఎంవీ చౌదరి కళావేదికపైన పోటీలను నిర్వహించారు. వరుసగా నాలుగురోజులపాటు 11 నాటికలు ప్రదర్శించబడ్డాయి. అంతేగాకుండా నేడు రైతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కార మార్గాన్ని సూచించిన రైతే రాజు' నాటికను ప్రత్యేక ప్రదర్శనగా ప్రదర్శించారు. కళాకారులు తమ అద్భుత నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. నాలుగవరోజు పోటీలు ముగిసిన అనంతరం న్యాయ నిర్ణేతలు మల్లాది శివన్నారాయణ, చెరుకూరి సృజన, వినోదబాలలు విజేతల వివరాలను ప్రకటించారు. విజేతలకు అతిథులు రైతు సంఘం రాష్ట్ర నాయకులు కృష్ణయ్య, కళాకారులు లక్ష్మీనారాయణ, జరుగుల రామారావు, కళాపరిషత్‌ల నిర్వాహకులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు, కట్టా శ్రీహరిరావు, ఎస్.కాళిదాసు, జె.శంకరం, ఎం.పద్మారావు, టి.సాంబశివరావు, కె.వీరాంజనేయులు, ఎం.సీతారామాంజనేయులు తదితరులు బహుమతులను అందజేశారు.

ఉత్తమ ప్రదర్శనగా 'ఇంద్రప్రస్థం'

అభినయ ఆర్ట్స్, గుంటూరువారు ప్రదర్శించిన 'ఇంద్రప్రస్థం' ఉత్తమ ప్రదర్శనతోపాటు ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటుడు, ప్రత్యేక నటుడు బహుమతులను గెలుచుకుంది. ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా వెలగలేరు ఆర్ట్స్ థియేటర్స్, వెలగలూరువారి 'రాత' ద్వితీయ బహుమతిని కైవసం చేసుకోవడంతోపాటు ఉత్తమ నటి అవార్డును గెలుచుకుంది. తృతీయ ఉత్తమ ప్రదర్శనగా తెలుగు కళాసమితి, విశాఖపట్నంవారి 'నిశ్శబ్దమా నీ ఖరీదెంత.?' నాటిక నిలిచి తృతీయ బహుమతిని కైవసం చేసుకుంది. విజేతలకు జ్ఞాపికలతోపాటు నగదు బహుమతిని నిర్వాహకులు అందచేశారు.

వ్యక్తిగత విభాగంలో.. వ్యక్తిగత విభాగంలో ఉత్తమరచయిత పొలుసుదాసు శ్రీనివాసరావు(రాత), ఉత్తమదర్శకులు ఎన్.రవీంద్రరెడ్డి(ఇంద్రప్రస్థం), ఉత్తమ రంగాలంకరణ పి.బాబూరావు(బంధం), ఉత్తమ సంగీత దర్శకులు పి.రీటా మోహన్ (బంధం), ఉత్తమ ఆహార్యం అరవింద ఆర్ట్స్, తాడేపల్లి వారి 'మనస్విని' నాటికకు లభించాయి. ఉత్తమ నటీనటుల విభాగంలో 5, ఉత్తమ సహాయనటులు విభాగంలో ఐదురికి జ్ఞాపిక, నగదు బహుమతులు అందజేశారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.3.93 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	147, 156.167
చికెన్ విత్ స్కిన్	284.00
చికెన్ స్కిన్ లెస్	294.00

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు



యాపిల్ గజమాలతో బ్రహ్మారెడ్డికి స్వాగతం పలుకుతున్న కూటమి నేతలు

ఇది నిజాయతీకి, అవినీతికి మధ్య యుద్ధం

● మాచర్లలో టీడీపీ జెండా ఎగురవేస్తా

● ఎన్నికల ప్రచారంలో మాచర్ల కూటమి అభ్యర్థి బ్రహ్మారెడ్డి

దుర్గి, ఏప్రిల్ 11: రానున్న ఎన్నికలు నిజాయతీకి, అవినీతికి మధ్య యుద్ధమని, మాచర్ల గడ్డపై టీడీపీ జెండా ఎగురవేసి తీరుతామని కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బాబు ష్యూరిటీ- భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని ఓబులేశునిపల్లెలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు బ్రహ్మారెడ్డికి యాపిల్ గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లలో వేల కోట్ల రూపాలయలు కాజేసిన అవినీతి పరులకు, అభివృద్ధే ధ్యేయంగా 50 ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగిన నేతకు మధ్య పోరు జరుగుతుందన్నారు. 20 ఏళ్లుగా మాచర్ల నియోజకవర్గాన్ని పిన్నెల్లి సోదరులు పట్టి పీడిస్తున్నారని, ఎక్కడ చూసినా కబ్జాలు, దందాలు, అవినీతి కేసులు తప్ప అభివృద్ధి లేదన్నారు. ప్రశ్నిస్తే పోలీసుల అండదండలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. సామాన్యుడిగా రాజకీయాల్లోకి వచ్చిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పగలిగే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. 50 ఏళ్ల రాజకీయాల్లో ఉండి ఆస్థులను పోగొట్టుకొని ప్రజల తరుపున నిలబడ్డామన్నారు. పల్నాడు అభివృద్ధి చెందాలంటే మంచి మనిషి, సౌమ్యుడు, విద్యావంతుడైన నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలుకు, మాచర్ల నియోజకవర్గ అభ్యర్థి అయిన తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల మధుబాబు, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, కోటా హనుమంతురావు, మాగులూరి రవీంద్ర, ఉన్నం మహేష్, పసుమర్తి బుజ్జి, ఉన్నం నరసింహం, చిరుమామిళ్ల రామారావు, ఓర్సు కోటేశ్వరరావు, ఏసుదానం, జక్కా కొండలు, కటకం రామారావు, సూరె వెంకటేశ్వర్లు, ఆకుల చిన చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

బయటకు పంపిన చోటే బ్రహ్మారథం ..

మాచర్లటౌన్ : పట్టణంలోని 12వ వార్డులోని చిన కాన్వెంట్ కూడలి వద్ద 2022 డిసెంబర్ 16న జూలకంటి బ్రహ్మారెడ్డి 'ఇదేం కర్మ రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహిస్తుండగా ఆ సమయంలో మునిసిపల్ చైర్మన్‌గా ఉన్న తురకా కిషోర్ తన అనయాయులతో బ్రహ్మారెడ్డిని అడ్డుకొని పోలీసుల సహకారంతో పట్టణం నుంచి బయటకు పంపించారు. అనంతరం టీడీపీ నేతల గృహాలు, వాహనాలు ధ్వంసం చేశారు. సరిగ్గా అదే కూడలిలో వడ్డెర సామాజిక వర్గీయులు గురువారం బ్రహ్మారెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. బ్రహ్మారెడ్డి ఇంటింటికి తిరుగుతూ కూటమిని గెలిపించాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ తనను ఆశీర్వదించాలని కోరారు. ఆయన వెంట యెనుముల కేశవరెడ్డి, కొమెర దుర్గారావు, మంజుల వెంకటేశ్వర్లు, బండారు కృష్ణవేణి, కొమెర శివ, అనంతరాములు, దేవళ్ల సదా, మంజుల చెన్నయ్య తదితరులు ఉన్నారు.



బ్రహ్మారెడ్డితో సత్యనారాయణరెడ్డి

టీడీపీలో భారీగా చేరికలు .. మండలంలోని జమ్మలమడకలో బుధవారం రాత్రి ఎస్సీ, బీసీ, కాపు, రెడ్డి సామాజిక వర్గాలకు చెందిన సుమారు 100 వైసీపీ కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. ప్రధానంగా సొసైటీ చైర్మన్ గుత్తికొండ సత్యనారాయణ రెడ్డి చేరికతో గ్రామంలో టీడీపీకి అత్యధిక బలం చేకూరినట్లయింది. మాజీ సర్పంచ్ గొబ్బూరి సుబ్బయ్య ఆధ్వర్యంలోనూ టీడీపీలోకి చేరికలు జరిగాయి. అలాగే మండలంలోని బ్రహ్మానందరెడ్డిపురం తండాకు చెందిన వైసీపీ ఎంపీటీసీ సభావత్ సీతానాయక్, గ్రామ మాజీ సర్పంచ్ కరంటోత్ పాండు నాయక్‌తోపాటు 50 గిరిజన కుటుంబాలు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో బ్రహ్మారెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు.

టీడీపీ హయాంలోనే మహిళలకు భరోసా

టీడీపీ హయాంలోనే మహిళలకు భరోసా లభించిందని కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సతీమణి శోభారాణి అన్నారు. పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం వీధిలో గురువారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సూపర్ 6 పథకాలను వివరించారు. ప్రచారంలో బండారు కృష్ణవేణి, పద్మావతి, అనిల్, చంటి, వెంకటేశ్వర్లు, యలమంద, జానీబాషా తదితరులు పాల్గొన్నారు.



సత్తెనపల్లి టీడీపీ ప్రజా వేదికలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ

ఘనంగా పూలే జయంతి వేడుకలు

సత్తెనపల్లి, ఏప్రిల్ 11 : పట్టణంలోని రఘు రామ్ నగర్‌లో గల టీడీపీ ప్రజావేదికలో గురువారం మహాత్మాజ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు ఎలినేడి రామస్వామి, మామిడి వెంకటేశ్వరరావు, మక్కపాటి రామచంద్రరరావు, మారెళ్ళ స్వామి, తొరటి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. తాలూకా సెంటర్‌లో బీసీ సంఘాల నేతలు పూలే విగ్రహానికి నివాళులర్పించారు.

అచ్చంపేట : అంబేద్కర్ ఛారిటుబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తాడువాయి మాజీ సర్పంచ్ మూడావత్ బాలు నాయక్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మాచర్ల రూరల్ : మాచర్ల పట్టణంలోని పూలే విగ్రహానికి బీసీ సంఘ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజానికి పూలే చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ జింకల నాగేశ్వరయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రెంటచింతల : సత్రశాల టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు ఎస్ఈ వేంకటరమణ జ్యోతిరావ్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈఈ నాగరాజు, ఏఈ లతాదేవి, సుబ్బారావు, వెంకటేశ్వరరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

దుర్గి : మండలంలోని ముటుకూరు ఎస్సీ కాలనీలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చర్మకారుల సంఘం నేత పులిమెల నాగేశ్వరరావు, మరియదాసు, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

దాచేపల్లి: నారాయణపురంలోని టీడీపీ కార్యాలయంలో మహాత్మాజ్యోతిరావుపూలే జయంతి వేడుకలలో యరపతినేని నిఖిల్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బెల్లంకొండ భద్రి, అంబటి శేషగిరిరావు, మునగా నిమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల: టీడీపీ పట్టణ కార్యాలయంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి గురజాల ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజంలో జరిగే మార్పులను ఏనాడో గుర్తించి వారిలో చైతన్యం నింపేందుకు జ్యోతిరావుపూలే చేసినకృషి మరువలేనిదని యరపతినేని తెలిపారు. కార్యక్రమాలలో తురకా వీరస్వామి, గండికోట వెంకటేశ్వర్లు, వేముల ఆంజనేయులు, దేవళ్ల రాంబాబు, కుంచపు శ్రీను, యడవల్లి కొండలు, ముప్పన వెంకటేశ్వర్లు, జమ్మిశెట్టి రామకృష్ణ, బిజిలి వెంకటరావు, యడవల్లి ప్రార్థన, శ్రీను, నడికోట సత్యం, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

కన్నా, లావులను గెలిపించండి

రాజుపాలెం,ఏప్రిల్11: రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులైన లావు శ్రీకృష్ణదేవరాయులు, కన్నా లక్ష్మీనారాయణలను గెలిపించాలని కూటమి పార్టీల మండల అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, తోట నరసయ్యలు కోరారు. గురువారం మండలంలోని బలిజేపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు, పార్టీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి రానున్నల్లో టీడీపీ విజయం సాధించటం ద్వారా జరగనున్న లబ్ధి తెలియజేశారు.

21న మోడల్ స్కూల్లో ప్రవేశపరీక్ష

రెంటచింతల,ఏప్రిల్ 11 : మండలంలోని జెట్టిపాలెం గ్రామంలోని మోడల్ స్కూల్లో 2024-25 సంవత్సరం 6వ తరగతిలో ప్రవేశానికి ఈనెల 21న పరీక్ష నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. నెట్ సెంటర్ల నుంచి తమ ఐడీ, డీవోబీ ఎంటర్‌చేసి హాల్ టిక్కెట్లు పొందవచ్చని తెలిపారు.

జగన్‌రెడ్డి చెప్పినవన్నీ అబద్ధాలే..

● గత ఎన్నికల హమీల అమలును విస్మరించాడు

● కేంద్రం నిధులను.. తమవేనంటూ బిల్డప్

● గురజాల కూటమి అభ్యర్థి యరపతినేని ఫైర్ ..



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, ఏప్రిల్ 11: వైఎస్ జగన్ 2019 ఎన్నికలకు ముందు పిడుగురాళ్ల పర్యటనలో ఇచ్చిన హామీలన్నీ బూటకమని, అన్నీ అబద్ధాలేనని మరోసారి రుజువైందని గురజాల ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. గురువారం పట్టణ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో యరపతినేని మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంలో పిడుగురాళ్ల పర్యటనకు వచ్చిన వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన నెల రోజులలోపే సున్నం వ్యాపారులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేస్తానని ఇచ్చిన హామీ నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. కేంద్రం నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వారి ఖాతాలో వేసుకోనుకొని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. టీడీపీ మేనిఫెస్టోలోని దీపం పథకంపై కాసు మహేష్‌రెడ్డి అవహేళనగా చేసిన వ్యాఖ్యలు మహిళలను కించపరిచేవిగా ఉన్నాయని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. గురజాల సూపర్ సిక్స్ పథకాలను తన సొంత నిధులతో అమలు చేస్తానని తాను ప్రకటిస్తే, కాసు మాత్రం తన జేబు నుంచి ఒక్క రూపాయి ప్రజలకు ఖర్చు పెట్టేందుకు సిద్ధంగా లేడన్నారు. దోచుకోవడం దాచుకోవడం తెలిసిన కాసు ఆడపడుచులకు, మైనారిటీలకు, దళితులకు తాను అందజేస్తానన్న పథకాలపై మాట్లాడే అర్హత లేదన్నారు. గురజాల కేంద్రంగా పల్నాడుజిల్లా అంశంపై నోరు మెదపని ఎమ్మెల్యే కాసుకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. హజ్‌యాత్రకు వెళ్లేవారికి తాను రూ.లక్ష సాయం అందిస్తుంటే కాసు ఒక్కరికైనా రూ. 100 ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. హజ్‌యాత్రకు తాను చేస్తున్న సాయంపై లెక్కకట్టిన కాసు మహేష్‌రెడ్డి మైనారిటీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మసీదుల మరమ్మతులకు, ఆధునికీకరణకు రూ.10 వేలు అందిస్తానని ప్రకటించారు. నియోజకవర్గంలో మైనారిటీలపై దాడులు, అక్రమ కేసులు, మహిళలపై అత్యాచారాలు చేసినవన్నీ ఏ ఒక్కరు మర్చిపోరన్నారు. ముస్లిం రిజర్వేషన్లపై వైసీపీ నేతల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని కూటమి నేతలకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం మైనారిటీలకు వున్న రిజర్వేషన్‌లలో ఎలాంటి మార్పు వుండదని ఇప్పటికే చంద్రబాబు నాయుడు స్పష్టం చేశాడని గుర్తుచేశారు. వైసీపీ ఆర్భాటపు సిద్ధం సభ ఫ్లాప్ అయిందని యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. సమావేశంలో షేక్ బాబావలి, అమీర్‌అలి, పాండురంగ శ్రీను, కటకం అంకారావు, వడ్డవల్లి సర్వేశ్వరరావు, గండికోట వెంకటేశ్వర్లు, కనిగిరి శ్రీను, వడ్డవల్లి సాంబశివరావు, మల్లెల ఆదినారాయణ, వడ్లమూడి వెంకయ్య, కోట హరి, పిల్లి చెన్నారావు, పణితి రవి, కామిశెట్టి రమేష్, ఖాశింసైదా, నెకరికంటి శివ, ఆత్మకూరి కాశీ, కొమ్మినేని రామచంద్రరావు, ఎల్‌వీఆర్, దియ్యా రామకృష్ణ, తదితర నేతలు పాల్గొన్నారు.

ముస్లింలు.. నా ఆత్మబంధువులు

ముస్లింలు తన ఆత్మబంధువులని, తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో తనను ఎంతగానో ఆదరించారని యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. గురువారం యరపతినేని నగర్ సమీపంలో వున్న ఈద్గా వద్ద రంజాన్ ప్రార్థనలలో యరపతినేని పాల్గొని ముస్లింలతో కలిసి నమాజ్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిడుగురాళ్ల ముస్లిం సోదరులు చూపిన నమూనా ప్రకారం రాష్ట్రంలోని అతిపెద్ద మసీదును తన సొంత ఖర్చులతో నిర్మించేందుకు సిద్ధంగా వున్నానన్నారు. గురజాలలో తన పెద్ద కుమారుడు మహేష్, దాచేపల్లిలో చిన్నబ్బాయి నిఖిల్, మాచవరంలో రమేష్ రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్నారని తెలిపారు. అధికారం వున్నా లేకున్నా ఏ కష్టమొచ్చినా ముస్లింలకు తానున్నాననే విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. దుల్హన్ పథకం కొనసాగింపుతో పాటు ముస్లిం కుటుంబాలలో జరిగే ప్రతి పెళ్లికి యరపతినేని చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ. 10 వేలు అందిస్తానని స్పష్టం చేశారు.



పిడుగురాళ్ల ఈద్గా వద్ద మాట్లాడుతున్న యరపతినేని శ్రీనివాసరావు

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

● సూపర్ సిక్స్ పథకాలతో అన్నివర్గాలకు మేలు

● పెదకూరపాడు నియోజకవర్గ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్

● వివిధ గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం



భాష్యం ప్రవీణ్‌ను గజమాలతో సత్కరించిన కొత్తపల్లి కూటమి నాయకులు

అచ్చంపేట, ఏప్రిల్ 11: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని, కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని పెదకూరపాడు కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ అన్నారు. గురువారం రాత్రి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు భాష్యంప్రవీణ్‌ను గజమాలతో ఘనంగా సత్కరించారు. ముందుగా ద్విచక్రవాహన ర్యాలీలో ప్రవీణ్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు ఆర్థిక సాయంతో పాటు, ప్రతి స్త్రీకి నెలకు రూ.1500, స్కూల్‌కు వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.1500లతో పాటు ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు అందిస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామంటూ సూపర్ - 6 పథకాలను వివరించారు. అనంతరం బీసీ డిక్లరేషన్ గురించి మాట్లాడారు. బీసీలకు 50 సంవత్సరాలకే పింఛన్‌ను అందజేస్తామని, పింఛన్‌ను నెలకు రూ 4వేలకు పెంచుతామన్నారు. ప్రత్యేక రక్షణచట్టంతో పాటు బీసీ సబ్‌ప్లాన్ ద్వారా ఐదు సంవత్సరాల్లో లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. అధికారంలోకి వచ్చాక స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్‌ను నామినేటెడ్ పదవుల్లో అమలు చేస్తామన్నారు. చంద్రన్నబీమా ద్వారా రూ.10లక్షలతో పునరుద్ధరించి పెళ్ళి కానుక సాయం రూ.లక్షకు పెంచనున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలోని రెసిడెన్షియల్ స్కూళ్ళను కళాశాలలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలు కుటుంబాల వారు భాష్యం ప్రవీణ్ సమక్షంలో టీడీపీలో చేరారు. ముందుగా కొత్తపల్లిలోని వీరాంజనేయుని విగ్రహం వద్ద, ఎస్సీ కాలనీలోని ఏసుక్రీస్తు విగ్రహం వద్ద ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ నాయకులతో పాటు మండల నాయకులు, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో బాష్యం ప్రవీణ్ సుడిగాలి పర్యటన

మండలంలోని పలు గ్రామాల్లో గురువారం భాష్యం ప్రవీణ్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. ముందుగా కోనూరులో మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోనూరు, అంబడిపూడి, కోగంటివారిపాలెం, రుద్రవరం, ఓర్వకల్లు, తాళ్ళచెరువు గ్రామాల్లో పర్యటించి ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లోని టీడీపీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడి పార్టీ కార్యక్రమాల పై, నాయకుల పనితీరుపై పర్యవేక్షించారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అన్ని గ్రామాల్లోని నాయకులు ప్రతి ఇంటింటికి వెళ్ళి టీడీపీ సూపర్ - 6 పథకాలను వివరించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, రాష్ట్ర నేత వెన్నా సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అంబడిపూడి గ్రామంలో మహిళలతో భాష్యం ప్రవీణ్

భక్తి శ్రద్ధలతో రంజాన్ ప్రార్ధనలు



దాచేపల్లిలో ముస్లింలతో యరపతినేని నిఖిల్

ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్ : పిడుగురాళ్ల పట్టణంలోని జానపాడు రోడ్డులో వున్న ఈద్గా వద్ద అంజుమన్ కమిటీ అధ్యక్షులు ఎండి ఉస్మాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ ప్రార్ధనల్లో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పాల్గొన్నారు. రాజుపాలెం మండలంలోని రెడ్డిగూడెం, ఇనిమెట్ల, ఆకులగణపవరం, అనుపాలెం, నెమలిపురి తదితర గ్రామాల్లో ముస్లింలు రంజాన్ పర్వదినాన్ని అత్యంత ఘనంగా జరుపుకున్నారు. నకరికల్లు మండల కేంద్రంలో ముస్లింలు ఈద్గా మైదానాల్లో, మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. పేదలకు దానాలు చేశారు. పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.పెదకూరపాడులోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలను నిర్వహించారు. తొలుత ప్రధాన వీధుల్లో నుంచి ర్యాలీ నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. రెంటచింతల మండలంలోని 12 మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. రెంటచింతల రేగుల మాణ్యం ఈద్గాలో మత గురువు షఫీ రంజాన్ సందేశాన్ని అందజేశారు. మాచర్ల ఎమ్మెల్యే పీఆర్కే హాజరై ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. దాచేపల్లిలోని ఉన్నత పాఠశాల వద్ద వున్న ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక నమాజ్‌లో టీడీపీ నేత యరపతినేని నిఖిల్ పాల్గొన్నారు. ఉన్నత పాఠశాల సమీపంలో జరిగిన ప్రత్యేక నమాజ్ కార్యక్రమానికి దాచేపల్లి, చుట్టు పక్కల గ్రామాలకు చెందిన ముస్లింలు వేలాదిగా వచ్చి నమాజ్ చేశారు. మాచవరం మండలంలోని అన్ని గ్రామాలలో రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని మసీదులలో ముస్లింలు ప్రార్ధనలు చేశారు. తురకపాలెంలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనలలో యరపతినేని రమేష్ పాల్గొన్నారు. విజయపురిసౌత్‌లోని ఈద్గాలో మత గురువు ఇమామ్ అబ్దుల్ గఫూర్ ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. ఖురాన్ సూక్తులను వినిపించారు. కార్యక్రమంలో రహంతుల్లా, వినయతుల్లా, జాని, అబ్దుల్ సలాం, ఖాసీం, మస్తాన్‌వలి, అన్వర్, మస్తాన్, బాషా, అబ్దుల్లా పాల్గొన్నారు. మాచర్ల పట్టణంలోని ఈద్గాకు వందలాదిగా చేరుకొని ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. మత గురువు ఖురాన్ సూక్తులను వినిపించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సత్తెనపల్లి పట్టణంలోని ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మాచర్ల రోడ్డులోని ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్ధనల్లో ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని అచ్చంపేట రోడ్డులో గల ముస్లింపాలెంలో రంజాన్ సందడి నెలకుంది. గుంటూరు మాజీ మేయర్, టీడీపీ నేత కన్నా నాగరాజు ఈద్గా వద్ద జరిగిన ప్రార్ధనల్లో పాల్గొన్నారు. అమ్మా చేయూత ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద ముస్లింలకు, బాటసారులకు క్యాలీబర్ జానీ సహకారంతో మజ్జిగ పంపిణీ చేశారు. దుర్గిలోని ముటుకూరు రోడ్డులో ముస్లింలకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అల్లాబాషా, మాబాషా, ఈసూబు, వలి పాల్గొన్నారు.



రెంటచింతల ఈద్గా వద్ద ప్రసంగిస్తున్న ముస్లిం మత గురువు షఫీ



పెదకూరపాడులో ప్రార్ధనల్లో పాల్గొన్న ముస్లింలు



జయహో బీసీ సభలో మాట్లాడుతున్న యరపతినేని శ్రీనివాసరావు

దోచుకు తిన్నది కక్కించి అభివృద్ధి చేస్తాం

● వైసీపీ ప్రభుత్వంలో బీసీలపై పెరిగిన దాడులు

● జయహో బీసీ సభలో యరపతినేని

గురజాలటౌన్, ఏప్రిల్ 11: టీడీపీకి బీసీలే వెన్నుముక అని, టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీ వెన్నంటే ఉన్నారని కూటమి గురజాల నియోజకవర్గ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని తేలుకుట్లలో గురువారం కూటమి ఆధ్వర్యాన జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యరపతినేని మాట్లాడుతూ వైసీపీ నేతలు ఈ ఐదేళ్ల పాలనలో పేదలను సైతం వదలకుండా దోచుకున్నారన్నారు. మట్టి, ఇసుక, గ్రానైట్, గ్రావెల్ ఇలా అన్నింటిలోనూ వేల కోట్ల రూపాయలను అక్రమంగా ఆర్జించారన్నారు. మండలంలోని దైద, తేలుకుట్ల జంట గ్రామాల సరిహద్దులో రూ. 300 కోట్లు, మాదుగులలో మట్టి, రంగురాళ్ల మాఫియాతో మరో రూ. 300 కోట్లు దోచుకున్నారన్నారు. కూటమి అధికారంలోకి రాగానే అక్రమ తవ్వకాలపై విచారణ జరిపించి దోచుకున్నదంతా కక్కించి ఆయా గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. వైసీపీ పాలనలో బీసీలపై దాడులు పెరిగాయన్నారు. బీసీలకు రిజర్వేషన్ కల్పించి టీడీపీ ప్రభుత్వం ఆదరిస్తే వైసీపీ ప్రభుత్వం రిజర్వేషన్ పక్కనపెట్టి వారికి అన్యాయం చేసిందన్నారు. అలాగే రాష్ట్రంలో బీసీలపై హత్యలు, దాడులు చేస్తూ భయకంపితులను చేశారన్నారు. తాను 1994లో ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత ఫ్యాక్షన్ ఊబిలో కూరుకుపోయిన దైద, తేలుకుట్ల జంట గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కల్పించానన్నారు. బీసీలకు ఎప్పుడూ అండగా ఉండి టీడీపీ మాత్రమేనన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలుతోపాటు గురజాల నియోజకవర్గ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావును అఖండ మెజార్టీతో గెలుపించుకుందామన్నారు. అనంతరం నడికుడి మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్, వైసీపీ నేత తగుళ్ల పెద పిచ్చయ్య వైసీపీకి రాజీనామా చేసి తనతోపాటు తన అనచరవర్గం 30 కుటుంబాలతో టీడీపీలో చేరారు. అలాగే మాదుగుల నుంచి పలు వైసీపీ కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. వీరందరిని యరపతినేని టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, జనసేన సమన్వయకర్త కటికం అంకారావు, బత్తుల ఏడుకొండలు, కూరపాటి హనుమంతురావు, బత్తుల బాలగురవయ్య, అక్కినపల్లి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరికలు ... పిడుగురాళ్ల: పట్టణంలోని 12వ వార్డుకు చెందిన ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన 15 కుటుంబాల వారు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వీరికి యరపతినేని శ్రీనివాసరావు పారీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పాండురంగ శ్రీను, కొమ్మినేని రామచంద్రరావు, వల్లెపు రామకృష్ణ, మొగిలి ఏడుకొండలు, రవి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే గిరిజనుల సంక్షేమం

వెల్దుర్తి, ఏప్రిల్ 11: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమం సాధ్యమని ఎస్టీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ ధారునాయక్, కూటమి మాచర్ల నియోజకవర్గ అభ్యర్థి తనయుడు గౌతమ్‌రెడ్డి అన్నారు. మండలంలోని రామచంద్రాపురంతండాలో గురువారం నిర్వహించిన బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. వైసీపీకి చెందిన 15 కుటుంబాలు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరాయి. వీరికి ధారునాయక్, గౌతమ్‌రెడ్డిలు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు రాజబోయిన మధుయాదవ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వజ్రంనాయక్, రామాంజిరెడ్డి, రెడ్యానాయక్, పిన్నంశెట్టి కృష్ణ, జగన్ నాయక్, మంగునాయక్, గజ్జలయ్య, శ్రీను మల్లయ్య, రాములు, శ్రీను, పిచ్చయ్య, దిర్శినాల శ్రీనివాసరెడ్డి తదిరులు పాల్గొన్నారు.

యువతిపై కత్తితో దాడి.. తీవ్ర గాయాలు

సత్తెనపల్లి, ఏప్రిల్ 11 : యువతి పై యువకులు కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయ పరిచిన సంఘటన పట్టణంలోని 10వ వార్డులో గురువారం రాత్రి జరిగింది. 10వ వార్డుకు చెందిన జయమ్మ కుమార్తె సరితపై అదే వార్డుకు చెందిన శిఖా వెంకటేష్ కత్తితో తలపై దాడి చేసి తీవ్రంగా గాయ పరిచాడు. సరితను తల్లి జయమ్మ, కుటుంబ సభ్యులు చికిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. సరిత తలకు తీవ్ర గాయాలు కావటంతో ఆమెను మెరుగైన చికిత్స కోసం గుంటూరు తరలించారు. పాతకక్షల నేపథ్యంలో దాడి జరిగినట్టు సమాచారం. ఈ ఘటనలో నిందితుడైన శికా వెంకటేశ్‌పై పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని బాధితురాలి తల్లి కోరింది.

టీడీపీతోనే మహిళాభ్యుదయం

క్రోసూరు, ఏప్రిల్ 11 : టీడీపీతోనే మహిళాభుద్యం సాకారమవుతుందని పెదకూరపాడు నియోజకవర్గ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ సతీమణి లావణ్య అన్నారు. గురువారం రాత్రి మండలంలోని ఎర్రబాలెంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. టీడీపీ మేనిఫెస్టోలో మహిళలకు ప్రత్యేకంగా ప్రస్తావించిన అంశాల గురించి వివరించారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆమె వెంట ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ కాలనీల్లోనూ పర్యటించారు. ఆమెవెంట టీడీపీ నేతలు రాజు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు

బెల్లంకొండ, ఏప్రిల్ 11 : టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని పెదకూరపాడు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బాష్యం ప్రవీణ్ సోదరి శివరంజని అన్నారు. గురువారం బెల్లంకొండ మండలంలోని కొత్తపాలెం గ్రామంలో మండల జనసేన అధ్యక్షురాలు రమాదేవితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ అధికారంలోకి రాగానే కొత్తపాలెం గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. నరసరావుపేట ఎంపీ అభ్యర్థి శ్రీ కృష్ణ దేవరాయలను, పెదకూరపాడు అభ్యర్థి భాష్యం ప్రవీణ్‌ను గెలిపించాలని కోరారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని టీడీపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం బెల్లంకొండ మండలంలోని కందిపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు.



లూర్దుమాత గృహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న భాగ్యయ్య, ఫాదర్ సుందరరాజు

లూర్దుమాత గృహ ప్రతిష్ఠ

పెదకూరపాడు,ఏప్రిల్ 11: స్థానిక ఆర్‌సీఎం చర్చి ప్రాంగణంలో పరిశుద్ధ లూర్దుమాత గృహ ప్రతిష్ఠను గుంటూరు ఆర్‌సీఎం పీఠాధిపతులు రెవరెండ్ చిన్నాబత్తిన భాగ్యయ్య గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆర్‌సీఎం చర్చి ఫాదర్ పుట్టి సుందరరాజు 40వ గురుపట్టాభిషేక వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిషప్ భాగయ్య మాట్లాడుతూ 40 సంవత్సరాలపాటు గురువుగా వేలాది మంది విశ్వాసుకులకు సువార్తను అందించటం జరుగుతుందన్నారు. రూబీ జూబ్లీ జరుపుకుంటున్న సుందరరాజుకు బిషప్ భాగ్యయ్య ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పెదకూరపాడు, పెద మక్కెన, లగడపాడు, 75 తాళ్ళూరు, పరస, గుడిపూడి, కంభంపాడు, పాలడుగు గ్రామాల క్రైస్తవులు పాల్గొన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట



వినుకొండలో ముస్లింలతో కలసి ప్రార్థనల్లో పాల్గొన్న జీవీ, మక్కెన

20 ఏళ్లపాటు ముస్లిం విద్యార్థులకు ఉపకార వేతనాలు

● తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ

వినుకొండ, ఏప్రిల్ 11: ముస్లింలకు తనదైన రంజాన్ కానుకను తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు ప్రకటించారు. పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా స్థానిక మైనార్టీ విద్యార్థుల చదువులను ప్రోత్సహించేందుకు 20 సంవత్సరాల పాటు వ్యక్తిగతంగా ఉపకార వేతనాలు అందిస్తానని తెలిపారు. వినుకొండ తిమ్మాయపాలెం రోడ్డులోని ఈద్గా వద్ద మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ముస్లింల ఆత్మీయ నేస్తం టీడీపీ: హరీష్

బొల్లాపల్లి, ఏప్రిల్ 11: బొల్లాపల్లిలో రంజాన్ ప్రత్యేక ప్రార్థనలలో జీవీ ఆంజనేయులు తనయుడు హరీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లింలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ముస్లింల ఆత్మీ య నేస్తం తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు. తన తండ్రి జీవీ ఆంజనేయులు టీడీపీ ప్రభుత్వంలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



నూజెండ్ల, బొల్లాపల్లి మండలాల నుంచి టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

రౌడీలు, కబ్జా కోర్లు తప్ప వైసీపీలో ఎవరూ మిగిలరు

● మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ, బొల్లాపల్లి, ఏప్రిల్ 11 : రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిణామాలు చూస్తుంటే రౌడీలు, కబ్జా కోర్లు తప్ప అధికార వైసీపీలో ఎవ్వరూ మిగిలేలా లేరని ఎద్దేవా తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు ఎద్దేవా చేశారు. గురువారం బొల్లాపల్లి మండలం గండిగనుముల పైతండా నుంచి 20 కుటుంబాలు, నూజెండ్ల మండలం ములకలూరు నుంచి పది కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ బెదిరించటం, దాడులు చేయటం, హత్యా రాజకీయాలు, అబద్ధపు ప్రచారాలకే వైసీపీ నాయకుల ప్రాథమిక అర్హతగా కన్పిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గోవిందునాయక్, మంగాబాయి, హనుమానాయక్, దుర్గా శ్రీను, పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు. బొల్లాపల్లి గ్రామం నుంచి ఐదు కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. వీరికి జీవీ ఆంజనేయులు తనయుడు హరీష్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

రాముడుపాలెం వద్ద ఎన్నికల చెక్ పోస్టు

నూజెండ్ల, ఏప్రిల్ 11: మండలంలోని రాముడుపాలెం గ్రామం వద్ద సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసులు చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. గురువారం వినుకొండ రూరల్ సీఐ సుధాకర్‌బాబు, ఎస్ఐ ఎం లక్ష్మీనారాయణరెడ్డిలు చెక్ పోస్టును పరిశీలించి వాహనాలను తనిఖీచేశారు. ఎన్నికల సమయంలో అక్రమంగా మద్యం, నగదు తరలింపు, ఇతర అసాంఘిక కార్యక్రమాలను నివారించేందుకు చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్టు సీఐ సుధాకర్ బాబు తెలిపారు.

పాత కక్షల నేపథ్యంలో మహిళపై దాడి

వినుకొండటౌన్, ఏప్రిల్ 11: పాత కక్షల నేపథ్యంలో ఓమహిళపై బంధువు లు దాడిచేసిన ఘటన పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో బుధవారం రాత్రి జరిగింది. బాధితురాలు బంధువులు తెలిపిన వివరాలను పరిశీలిస్తే కాలనీకి చెందిన కుంచాల నాగేశ్వరమ్మపై అదేకాలనీకి చెందిన తమ్మిశెట్టి. అనీల్, భార్య అంజలి, అఫూర్, రాములమ్మలు కలిసి దాడి చేశారని, దాడిలో తలకు బలమైన గాయాలు తగలడంతో వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కుమారుడు వీరాంజి గురువారం తెలిపారు.

పదెకరాల యూకలిప్టస్ తోట దగ్ధం

నూజెండ్ల, ఏప్రిల్ 11: మండలంలోని కంభంపాడు గ్రామంలో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో పదెకరాల యూకలిప్టస్ తోట దగ్ధమై రూ.10 లక్షలు ఆస్తి నష్టం సంభవించింది. గ్రామానికి చెందిన కేశంశెట్టి గోపీ, తోట హనుమయ్య, గుట్టి చలమయ్య, అడపాల హనుమంతరావులకు చెందిన యూకలిప్టస్ తోట దగ్ధమవ్వటంతో వారు ఆవేదనకు గురయ్యారు.

వలంటీర్ల ముసుగులో దోబూచులాట

శావల్యాపురం, ఏప్రిల్ 11: వలంటీర్ల ముసుగులో పని చేయకుండానే వేలాది రూపాయలు ప్రభుత్వం నుంచి వేతనాలు పొందిన కొందరు వైసీపీ కార్యకర్తలు ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనొద్దని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసినప్పటికీ దొరికితే రాజీనామా చేద్దాం, లేకపోతే వలంటీర్లుగా కొనసాగిద్దాం అన్నట్లుగా దోబూచులాటను ప్రారంభించారు. వైసీపీ కార్యక్రమమున్న ప్రతిసారీ కొన్ని గంటల ముందుగా రాజీనామా పత్రాలు రాసి పంచాయతీ కార్యదర్శులకివ్వడం లేదా వాట్సప్‌లలో పంపించి పార్టీ కార్యక్రమాల్లో యథేచ్ఛగా పాల్గొంటున్నారు. ఎవరైనా వారిని కనిపెట్టి అధికారులకు ఫిర్యాదు చేస్తే తాము రాజీనామా చేశామంటూ బుకాయిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో వలంటీర్ల రాజీనామాలు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు తెచ్చి అధికారులకివ్వడం గమనార్హం. ఈ నెల 8న జరిగిన మేమంతా సిద్ధం బస్సుయాత్రలో పాల్గొనేందుకు కొన్ని గ్రామాల్లో వలంటీర్లు కొన్ని గంటల ముందుగా రాజీనామాలు ఇచ్చేందుకు ప్రయత్నించగా పంచాయతీ కార్యదర్శులు తిరస్కరించారు. రాజీనామాలు ఎంపీడీవోకివ్వాలని, రాజీనామాలు తీసుకునే అధికారం తమకు లేదని చెప్పడంతో రాజీనామాలివ్వకుండానే కొందరు వలంటీర్లు బస్సుయాత్రలో పాల్గొన్నారు. వలంటీర్ల వ్యవస్థ ప్రారంభమైనప్పటి నుంచి వలంటీర్లకు షాడోలుగా వ్యవహరిస్తున్న కొందరు కుటుంబసభ్యులు యథేచ్ఛగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ అదేమని అడిగితే తాము వలంటీర్లం కాదని బుకాయిస్తున్నారు. షాడోలకు ప్రభుత్వశాఖల విధులు ఎలా అప్పగిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఎంపీడీవో కొర్రపాటి కవితాచౌదరిని వివరణ కోరగా మండలంలోని 11సచివాలయాల పరిధిలో మొత్తం 202మంది వలంటీర్లు ఉండగా ప్రస్తుతం 18మంది మాత్రమే రాజీనామాలు చేశారన్నారు. వలంటీర్లు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు ఆధారాలుంటే విధులనుంచి తొలగిస్తామని, షాడోలు విధులకు హాజరుకాకుండా చూస్తామన్నారు.



గుంటుపాలెంలో మార్చ్‌ఫాస్ట్ నిర్వహిస్తున్న రూరల్ సీఐ సుధాకర్‌రావు

ప్రశాంత ఎన్నికలకు ప్రజలు సహకరించాలి

● వినుకొండ రూరల్ సీఐ సుధాకర్‌రావు

శావల్యాపురం, ఏప్రిల్ 11: రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని వినుకొండ రూరల్ సీఐ ఉప్పుటూరి సుధాకర్‌రావు అన్నారు. భద్రతా బలగాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండలంలోని గుంటుపాలెం, వయ్యకల్లు గ్రామాల్లో గురువారం కేంద్ర బలగాలతో మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. రూరల్ సీఐ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలంతా ఎన్నికల నిబంధనలను తప్పకుండా పాటించాలని, నగదు, మద్యం అక్రమ రవాణాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలంతా వివాదాలకు దూరంగా ఉండాలని, విద్యార్థులు, ఉద్యోగులు, యువకులు గొడవల్లో తలదూర్చి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఆయనతో పాటు ఎస్ఐ చల్లా సురేష్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదినం



చిలకలూరిపేటలోని పురుషోత్తమపట్నం అడ్డరోడ్డు సెంటర్‌లో ఈద్గా వద్ద ఈద్ నమాజ్‌లో పాల్గొన్న ముస్లింలు

చిలకలూరిపేట, ఏప్రిల్ 11: పట్టణంలోని ముస్లింలు గురువారం రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని ఈద్గాలలో ఉదయాన్నే ప్రత్యేక నమాజ్ ఆచరించారు. అడ్డరోడ్డు సెంటర్‌లోని ఈద్గా వద్దకు వేలాదిమంది ముస్లింలు హాజరై నమాజ్ చేశారు. ఇమామ్ ముస్తి అనస్కాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నెల రోజుల కఠోర ఉపవాసాలను ముగించి ఉత్సాహంగా జరిగిన ఈద్ వేడుకల్లో ముస్లింలు పాల్గొన్నారు. అంజుమన్ కమిటీ సభ్యులు ఈద్గా వద్ద ఎటువంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేశారు. ఈద్గా వద్ద నమాజ్ చేయటానికి వచ్చిన ముస్లిం సోదరులకు సుభానీ నగర్ ముస్లింలకు శీతల పానీయాలను అందించారు. చిలకలూరిపేట మండలంలోని పలు గ్రామాల్లో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

● రొంపిచర్ల, ఏప్రిల్ 11: మండలంలోని గ్రామాల్లో గురువారం రంజాన్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్గాల వద్ద జరిగిన ప్రార్థనల్లో అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు. రొంపిచర్ల, మునమాక, విప్పర్ల, కర్లకుంట, అన్నవరం, ఎడ్వర్డుపేట, కొత్తపల్లి, గోగులపాడు, అలవాల తదితర గ్రామాల్లో జరిగిన ప్రార్థనల్లో ముస్లింలు పాల్గొన్నారు. మసీదులకు విద్యుత్ దీపాలంకరణ చేశారు. మత పెద్దలు సందేశాలను ఇచ్చారు. ఒకరికొకరు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలను తెలుపుకున్నారు.

● నరసరావుపేట రూరల్: రంజాన్ పర్వదినం సందర్భంగా నరసరావుపేట మండలం చినతురకపాలెం, పెద తురకపాలెం, ములకలూరు, కేశానుపల్లి, యలమందల, పమిడిపాడు, జొన్నలగడ్డ, రావిపాడు, పెట్లూరివారిపాలెం, గోనెపూడి, కాకాని, ఉప్పలపాడు తదితర గ్రామాలు ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా గ్రామాల్లోని మసీదులు, ఈద్గాల వద్ద ముస్లిం మత పెద్దలు ఖురాన్‌ను చదివి వినిపించారు.

● నాదెండ్ల, ఏప్రిల్ 11: మండలంలోని పలు గ్రామాల్లో ముస్లింలు రంజాన్ పర్వదినాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణపవరం, నాదెండ్ల, తూబాడు, చందవరం, సాతులూరు, కనపర్రు, గొరిజవోలు, కనపర్రు, ఎండుగుంపాలెం, చిరుమామిళ్ళ తదితర గ్రామాల్లోని ముస్లింలు ఆయా గ్రామాల్లోని ఈద్గాలు, పాఠశాలల ప్రాంగణాల్లో రంజాన్ ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఇమామ్‌లు రంజాన్ ప్రాముఖ్యాన్ని వివరించారు.

● యడ్లపాడు: పవిత్ర రంజాన్ పర్వదినాన్ని మండలంలోని ముస్లింలు గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మసీదులు, ఈద్గా మైదానాలలో రంజాన్ పండుగ ప్రత్యేక ప్రార్థనలను మతపెద్దలు ఉదయం 9.00గంటల నుంచి 10గంటల వరకు నిర్వహించారు. సామూహిక ప్రార్థనల్లో పాల్గొనేందుకు ముస్లింలు పెద్దఎత్తున తరలిరావడంతో ఈద్గాలు, మసీదులు కళకళలాడాయి. బోయపాలెం, యడ్లపాడు, కారుచోల గ్రామాలలోని ఈద్గాలవద్ద, వంకాయలపాడు, లింగారావుపాలెం, కోట, కొండవీడులలోని మసీదులవద్ద సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. సామూహిక ప్రార్థనల అనంతరం హఫీజ్ ముతవల్లీలను కలసి పండుగ శుభాకాంక్షలు తెలుపగా, బంధుమిత్రులు స్నేహితులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

● ఈపూరు: రంజాన్ పండుగను ముస్లింలు గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండలంలోని కొండ్రముట్ల, కొచ్చెర్ల, ఇనుమెళ్ళ, భద్రుపాలెం, ముప్పాళ్ళ, చిట్టాపురం, కొండాయిపాలెం, అగ్నిగుండాల గ్రామాల్లో ముస్లింలు మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.

● నూజెండ్ల: మండలంలో రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నూజెండ్ల, పమిడిపాడు, ముత్తరాజువారి పాలెం మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



గణపవరంలో ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు

ఆదర్శనీయుడు మహాత్మ జ్యోతిరావుపూలే

● టీడీపీ నరసరావుపేట నియోజవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు



జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ అరవిందబాబు, వేల్పుల సింహాద్రి యాదవ్, కడియం కోటిసుబ్బారావు తదితరులు

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 11: మహాత్మ జ్యోతిరావుపూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని టీడీపీ నరసరావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. గురువారం నరసరావుపేట టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరవిందబాబు మాట్లాడుతూ భారతదేశం మొత్తం బీసీలు, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఆయన పాటు పడ్డారన్నారు. స్త్రీలు చదువుకొని పైకి రావాలని స్త్రీ విద్యకోసం కృషిచేశారన్నారు. కార్యక్రమంలో కొక్కెర గంగాధర్, కడియాల తాండవకృష్ణ, బాదుగున్నల శ్రీను, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వేల్పుల సింహాద్రియాదవ్, మాజీ ఎంపీపీ కడియం కోటిసుబ్బారావు, గూడురు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...

కాగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జ్యోతిరావుపూలే జయంతిని డీసీసీ అధ్యక్షుడు జీ అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జీ అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ దేశంలో జ్యోతిరావుపూలే మొట్టమొదటి సామాజిక ఉద్యమకారులని, ఆయన తన భార్య సావిత్రీబాయితో కలిసి అంటరానితనం, కులవివక్ష మీద పోరాటం చేస్తూ, స్త్రీ విద్య అభివృద్ధికి కృషిచేశారన్నారు. కార్యక్రమంలో సీదా కృష్ణ, కంచర్ల ఇమ్మానియేల్, పూర్ణచంద్రరావు, ప్రవీణ్, రవికిషోర్, స్వర్ణ శ్రీను, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, కొండలు, తదితరులు పాల్గొన్నారు.

● పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎంఆర్‌పీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు చింతిరాల మీరయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రమణారావు, ఎస్ మధు, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గోదా జాన్‌పాల్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాలమహానాడు నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉత్సవ జయరావు, జనజాగృతి మహిళా మండలి అధ్యక్షురాలు పి.రమాదేవి, రేపూడి కుమారి, జంగా జోజియా, చావా వెంకటేశ్వర్లు, గోదా నీలాంబరం, డి.ప్రదీప్, జాన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

● నరసరావుపేట పట్టణం ఎన్‌జీవో హోమ్‌లో మహాత్మాజ్యోతిరావు పూలే, అంబేద్కర్ జయంతి సభను గురువారం నిర్వహించారు. జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ జయంత్యుత్సవాల స్ఫూర్తితో కులనిర్మూలన పోరాటాలను బలోపేతం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి కే కృష్ణ అన్నారు. కార్యక్రమంలో ఈఎం స్వామి, న్యాయవాది హరీష్‌కుమార్, ప్రగతిశీల కార్మిక సమాఖ్య జిల్లా కమిటీ సభ్యుడు కంబాల ఏడుకొండలు, జక్కా బ్రహ్మయ్య సీహెచ్ రాజశేఖర్, కొయ్యలమూడి జయమ్మ, తదితరులు పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను, శ్రీనివాసాచారి, బాదుగున్నల హరి, రజక సంఘం అధ్యక్షుడు ఇంకొల్లు మల్లేశ్వరరావు, జంగమ సంఘం నాయకుడుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

● ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన మహాత్మా జ్యోతిరావుపూలే 197వ జయంతి కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ గుండాల ఆనంద్‌మాదిగ, గుండాల నగేష్ మాదిగ, రేపూడి కుమారి మాదిగ, నూనె చంటి, తాళ్ళూరి దేవదానం, నందిగం సాగర్, మిట్టమహేష్, కుందా రాజా బూదాల జయరావు, తదితరులు పాల్గొన్నారు.

చిలకలూరి పేట నియోజకవర్గంలో...

● చిలకలూరిపేట, ఏప్రిల్ 11: పట్టణంలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాదాసు పృధ్వీరాజ్‌సాయి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆలా శివ గోపీ యాదవ్, సాపా ఆదినారాయణ, కొల్లి నాగేశ్వరరావు, యనమల భార్గవి, ఆర్.వెంకట్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పార్టీ నాయకులు కొరివి వినయ్‌కుమార్, ఎం.రాధాకృష్ణ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో షేక్ నసుద్దీన్, ఎం.ప్రసన్నాంజనేయులు, చిలకా నాగరాజు, షేక్ బాషా, అడపా మురళి తదితరులు పాల్గొన్నారు. పలువురు బీసీ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉప్పాల భాస్కరరావు, మద్దుల వెంకట కోటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం బీసీ భవన్‌కు కేటాయించిన 53 సెంట్లలో శంకుస్థాపన కార్యక్రమం త్వరగా పూర్తి చేసి బీసీ భవన్‌ను నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా వారు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కస్తూరి వెంకటేశ్వర్లు, మారుబోయిన శ్రీనివాసరావు, గోరంట్ల నారాయణ, వీ పుల్లయ్య, అవ్వారు అన్నప్ప, కాసులు తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ నియోజకవర్గంలో...

● వినుకొండ, ఏప్రిల్ 11: మహాత్మ జ్యోతీబా పూలే జయంతి వేడుకలు స్థానిక సీపీఎం కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు నవీన్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సీఐటీయూ, యూటీఎఫ్ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొని మహాత్మ జ్యోతీ బాపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ, యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ విద్య విలువను సమాజానికి తెలిపిన గొప్పవ్యక్తి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు హనుమంతారెడ్డి, శివరామకృష్ణ, అజయ్‌కుమార్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.


● పట్టణంలోని శివయ్య భవన్‌లో సీపీఐ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ స్త్రీ విద్యకు కృషి చేసిన గొప్పవ్యక్తి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో ఉలవలపూడి రాము, పిన్నెబోయిన వెంకటేశ్వర్లు, రాయవరం వందనం, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

నాటిక పోటీలు నిర్వహించడం అభినందనీయం

● రైతుసంఘం రాష్ట్ర నాయకులు కృష్ణయ్య

● వేదిక కార్యవర్గ సభ్యులకు సత్కారం

యడ్లపాడు, ఏప్రిల్ 11: ఆదర్శప్రాయుడు పుచ్చలపల్లి సుందరయ్య పేరుతో కళాపరిషత్‌ను ఏర్పాటుచేసి ఆయన ఆశయాలకు తగినట్టుగా నాటికల పోటీలను నిర్వహించడం ఎంతైనా అభినందనీయమని రాష్ట్ర రైతుసంఘం నాయకులు వై కృష్ణయ్య అన్నారు. యడ్లపాడు పుచ్చలపల్లి సుందరయ్య, లింగారావుపాలెం కొండవీడు కళాపరిషత్‌లు సంయుక్తంగా నాలుగురోజులపాటు నిర్వహించిన జాతీయస్థాయి నాటికల పోటీలు బుధవారం రాత్రి ముగిశాయి. ఈ సందర్భంగా తెలుగు నాటక కళాపరిషత్‌ల సమ్మేళనం (వేదిక) కార్యవర్గ సభ్యులను సన్మానించారు. వేదిక అధ్యక్షుడు, పుచ్చలపల్లి సుందరయ్య కళాపరిషత్ అధ్యక్షుడు ముత్తవరపు సురేష్ బాబు, ఉపాధ్యక్షుడు సాయిబాబు, ప్రధాన కార్యదర్శి మోహనరావు, కార్యదర్శి కట్టా శ్రీహరిరావు, సంయుక్త కార్యదర్శి పోపూరి నాగేశ్వరరావు, కోశాధికారి జి.పాండురంగారావులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ సుందరయ్య ఆలోచనలు, ఆయన చూపిన పరిష్కార మార్గాలకు అనుగుణంగా రచయితలు నాటక రచనలను చేయాలన్నారు. వేదిక అధ్యక్షుడు ముత్తవరపు సురేష్‌బాబు మాట్లాడుతూ తెలుగు నాటక రంగానికి జవసత్వాలు కల్పించి పూర్వవైభవాన్ని తెచ్చేందుకు ఏర్పాటు చేసినదే తెలుగు నాటక కళాపరిషత్‌ల సమ్మేళనం (వేదిక) అన్నారు. గత ఏడాది డిసెంబరులో గుంటూరు జిల్లాలోని కల్లూరి నాగేశ్వరరావు కళాపరిషత్ (వరగాని), డాక్టర్ కాసరనేని సదాశివరావు కళాపరిషత్ (తక్కెళ్ళపాడు), ప్రకాశం జిల్లాలోని శ్రీకారం రోటరీ కళాపరిషత్ (మార్టూరు), ఎన్టీఆర్ కళాపరిషత్ (అనంతవరం), బాపట్ల జిల్లాలోని శ్రీకళానికేతన్ (వీరన్నపాలెం), పల్నాడు జిల్లాలోని పుచ్చలపల్లి సుందరయ్య కలాపరిషత్ (యడ్లపాడు), కొండవీటి కళాపరిషత్ (లింగారావుపాలెం)లతో కలసి ఈ వేదికను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అన్ని పరిషత్‌లు పరస్పరం సహకారం అందించుకుంటూ నాటకరంగానికి పునరుత్తేజం కల్పించడమే ఈ వేదిక లక్ష్యమన్నారు. అనంతరం డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వేదిక కార్యవర్గ సభ్యులను అతిథులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రచయిత, దర్శకుడు వైఎస్ కృష్ణేశ్వరరావు, నటుడు, దర్శకుడు జరుగుల రామారావు, పుచ్చలపల్లి సుందరయ్య, కొండవీటి కళాపరిషత్ సభ్యులు, కళాకారులు పాల్గొన్నారు.



ఏడు కళాపరిషత్‌ల నిర్వాహకులను సన్మానిస్తున్న రాష్ట్రరైతుసంఘం నాయకులు కృష్ణయ్య తదితరులు

కళల మనుగడకు ప్రేక్షకాదరణ ముఖ్యం: సినీనటుడు చిట్టినేని

యడ్లపాడు, ఏప్రిల్ 11: కళలు, కళారంగం మనుగడకు ప్రేక్షక ఆదరణ ముఖ్యమని, ప్రేక్షకులే దేవుళ్లని సినీనటుడు చిట్టినేని లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం నాటకోత్సవాల ముగింపు సభలో నాటికలు వీక్షించేందుకు వచ్చిన ప్రేక్షకులకు నిర్వాహకులు బహుమతులు అందచేశారు. లక్కీడిప్ ద్వారా 20మందిని ఎంపికచేసి ప్రెజర్ కుక్కర్‌లను అతిథుల చేతుల మీదుగా ప్రేక్షకులకు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కళాపరిషత్‌ల నిర్వాహకులు ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి నాటకోత్సవాలను నిర్వహిస్తున్నారన్నారు. వారి శ్రమకు తగిన ప్రతిఫలం ప్రేక్షకుల ఆశీర్వాదాలన్నారు.



మణికంఠ కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న భువనేశ్వరి

మణికంఠ కుటుంబానికి భువనేశ్వరి పరామర్శ

వేల్పూరు (శావల్యాపురం) ఏప్రిల్ 11: స్కిల్ డెవలప్‌మెంట్ ఆరోపణలతో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడాన్ని తట్టుకోలేక మనస్థాపానికి గురై గుండెపోటుతో మృతిచెందిన పల్నాడు జిల్లా, శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామానికి చెందిన తెలుగు యువత సభ్యుడు బోయపాటి మణకంఠ కుటుంబసభ్యులను చంద్రబాబు సతీమణి భువనేశ్వరి గురువారం పరామర్శించారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా వేల్పూరుకు వచ్చిన భువనేశ్వరిని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఆయన సతీమణి శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి గుంటూరు-కర్నూలు జాతీయరహదారి వద్దకు ఎదురెళ్ళి స్వాగతం పలికారు. భువనేశ్వరిని చూసేందుకు వినుకొండ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తండోపతండాలుగా తరలిరావడంతో వేల్పూరు గ్రామంలోని ప్రతివీధి కార్యకర్తలతో నిండిపోయింది. రద్దీలోనే మణికంఠ స్వగృహానికి వెళ్ళి మణికంఠ తల్లిదండ్రులను భువనేశ్వరి యోగాక్షేమాలు, కుటుంబ స్థితిగతులను అడిగి తెలుసుకొన్నారు. పెద్ద కుమారుడు మృతికి మణికంఠ తల్లిదండ్రులు భువనేశ్వరితో చెప్పి కన్నీరుమున్నీరయ్యారు. వారికి భువనేశ్వరి ధైర్యం చెప్పి తెలుగుదేశంపార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసానిచ్చారు. మణికంఠ తమ్ముడు, వేల్పూరు తెలుగు యువత అధ్యక్షుడు బోయపాటి మహేష్‌ను పరామర్శించి వారి కుటుంబసభ్యులకు ఆర్థికసాయాన్ని అందజేశారు.



రంజాన్ సందర్భంగా ప్రార్థనలో పాల్గొన్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

రాష్ట్రంలో ముస్లింలంతా టీడీపీతోనే

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, ఏప్రిల్ 11: రాష్ట్రంలో ముస్లింలంతా తెలుగుదేశం పార్టీతోనే ఉన్నారని, మాజీమంత్రి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గురువారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత పెద్దలతో కలసి ప్రత్తిపాటి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులందరినీ ఆత్మీయ ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ మిఠాయిలు పంపిణీ చేసి ముస్లిం మత పెద్దల దీవెనెలు తీసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గెలుస్తామన్న ధీమా ఏకోశాన లేకనే ముఖ్యమంత్రి జగన్ విభజించు పాలించు అనే కుట్రలకు తెరలేపుతున్నారని, ముస్లింలకు తెలుగుదేశం పార్టీకి మధ్య దూరం పెంచాలని చూస్తున్నారన్నారు. అన్ని వర్గాల మద్దతుతో ఎన్నికల్లో కూటమి అఖండ విజయం సాధించటం ఖాయమన్నారు.

'ఉప ప్రణాళికతో బీసీల జీవితాల్లో కొత్త వెలుగులు'

చిలకలూరిపేట అర్బన్, ఏప్రిల్ 11: కూటమి ప్రకటించిన రూ.1.50 కోట్ల ఉప ప్రణాళిక, ప్రత్యేక డిక్లరేషన్‌తో రాష్ట్రంలోని బీసీల జీవితాల్లో కొత్త వెలుగులు రానున్నాయని మాజీమంత్రి, టీడీపీ ఉమ్మడి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఈ విషయాన్ని బీసీలందరికీ వివరించి వారిని ఏకం చేయటానికే తమ ప్రయత్నమని స్పష్టం చేశారు. గురువారం మండలంలోని మురికిపూడిలో నిర్వహించిన జయహో బీసీ సదస్సులో ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనాభాలో సగం ఉండి అవకాశాల్లో సగం కోసం చూస్తున్న బీసీలందరినీ ఏకం చేసేందుకే జయహో బీసీ సదస్సును నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బీసీలంతా ఏకం కావాలి, జగన్ లాంటి నియంతను తరిమికొట్టాలని పిలుపు నిచ్చారు. టీడీపీ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయలు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 140 బీసీ ఉప కులాలకు జగన్ ఐదు సంవత్సరాల్లో తీరని అన్యాయం జరిగిందని, ఒకరిద్దరికి పదవులు ఇచ్చి బీసీలందరికీ సామాజిక న్యాయం చేసినట్టు జగన్‌రెడ్డి ప్రచారం చేసుకుంటున్నారని, బీసీలకు సంబంధించిన 30కి పైగా, ఎస్సీలకు సంబంధించి 27 సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. కార్యక్రమంలో జనసేన సమన్వయ కర్త తోట రాజా రమేష్, బీజేపీ కన్వీనర్ జయ రామిరెడ్డిలు పాల్గొన్నారు.

ప్లంబర్స్ యూనియన్ సభ్యులు టీడీపీలో చేరిక

చిలకలూరిపేట అర్బన్, ఏప్రిల్ 11: భవన నిర్మాణ కార్మికులకు తీరని అన్యాయం చేసిన ఘనుడు జగన్‌మోహన్‌రెడ్డి అని, ఆయన నిర్వహణతో ఎంతో మంది కార్మికులను పొట్టన పెట్టుకున్న చరిత్ర ఆయన సొంతం అని మాజీ మంత్రి, టీడీపీ శాసనసభ ఉమ్మడి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. టీడీపీ నాయకులు మల్లెల రాజేష్ నాయుడు ఆధ్వర్యంలో శ్రీగంగా భవానీ ప్లంబర్స్ యూనియన్ అధ్యక్షుడు నిశ్శంకర పిచ్చేశ్వరరావు నాయకత్వంలో యూనియన్‌కు చెందిన 70కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. గురువారం పాత ఆంధ్రా బ్యాంక్ ప్రాంగణంలో వీరికి ప్రత్తిపాటి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు పిచ్చేశ్వరరావు, యూనియన్ నాయకులు చందు బసవయ్య, కోపూరి శంకరరావు, బొందిలి ప్రతాప్ ఎసింగ్, ఉప్పాల శ్రీనివాసరావు తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

నిద్రిస్తున్న మహిళ మెడలో గొలుసు అపహరణ

బొందిలిపాలెం (శావల్యాపురం), ఏప్రిల్ 11: ఇంట్లో నిద్రిస్తున్న మహిళ మెడలోని గోల్డ్‌చైన్‌ను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించిన ఘటన మండలంలోని బొందిలిపాలెంలో బుధవారం అర్ధరాత్రి జరిగింది. ఎస్ఐ చల్లా సురేష్ తెలిపిన వివరాల మేరకు బొందిలిపాలెం రామాలయం సమీపంలో నివాసముంటున్న పసుమర్తి వెంకట్రావు, ఆయన భార్య యశోద వేసవికాలం కావడంతో బుధవారం రాత్రి తలుపులు తీసి ఇంటిలోపల నిద్రిస్తున్నారు. అర్ధరాత్రి 12గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి నిద్రిస్తున్న యశోద మెడలో ఉన్న సుమారు 3సవర్ల బంగారపు గొలుసును లాక్కొని పరారయ్యారు. మెలకువ వచ్చి చూసి చైన్ కనిపించకపోవడంతో, పక్కనే ఉన్న భర్త తెలిపింది. ఇంటి చుట్టుపక్కల వెతికినా ఎవ్వరూ కనిపించలేదు. దీనిపై గురువారం ఉదయాన్నే బాధితులు శావల్యాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలు యశోద ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఇంటి బయట, లోపల మనుషులున్నా గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి గోల్డ్ చైన్‌ను దొంగిలించడం గ్రామంలో కలకలం రేపింది. దొంగిలించిన చైన్ విలువ సుమారు లక్షన్నర ఉంటుందని బాధితులు తెలిపారు.

గుడిలో రెండు హుండీలు మాయం

వినుకొండటౌన్, ఏప్రిల్ 11: వినాయకస్వామి గుడిలో దొంగలు రెండు హుండీలు దొంగిలించిన సంఘటన పట్టణంలోని కొత్తపేటలో గురువారం తెల్లవారు జామున జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలను పరిశీలిస్తే రోజు వారి కార్యక్రమంలో బాగంగా స్వామివారికి పూజలు నిర్వహించి పూజారి గుడికి తాళాలువేసి వెళ్లారు, గురువారం ఉదయం భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు గుడి వద్దకు రావడంతో తలుపులు తెరచి ఉండడాన్ని గమనించారు, గుడిలో పరిశీలించగా రెండు హుండీలు దొంగలు దొంగిలించినట్లు గుర్తించారు. జరిగిన సంఘటనపై పోలీసులకు సమాచారం అందించారు. జరిగిన సంఘటనపై సీఐ సాంబశివరావు సంఘటనా ప్రాంతానికి చేరుకుని గుడి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.